# గురుకృప

జన్మదిన సంచిక



మానవాళి మహోపకారానికై..

సదా సత్యంతో నిలిచే 'సత్సంగాన్ని' ప్రసాదించి..

స్పష్ట, పరిపూర్ణ పథంలో నడిచేందుకు 'సద్గ్రంథాన్ని' అందించి..

చరాచర సృష్టి 'ఆనందానికి' ఆలంబన అయిన

శ్రీసాయి స్వరూపాన్ని చూపించి..

తమ అవ్యాజప్రేమతో అనుక్షణం మమ్ము 'అనుగ్రహించి'..

మమ్ము కంటికి రెప్పలా కాచుకుంటున్న సద్గురుచంద్రులు

"శ్రీసాయినాథుని శరత్‌బాబూజీ"

చరణకమలాలకు అక్షర నమస్సుమాంజలి.

gurukrupa.info | +91 83672 00045



అనంత సాయిప్రేమ నుడికారం

## మహోపకారం

ఆనందం ✦ అనుగ్రహం ✦ సత్సంగం ✦ సద్గ్రంథం



# సద్గురు స్మరణం

క'ఋణానుబంధం'తో సద్గురుపదం చేరాక కేవలం వారి మహిమాన్విత దర్శకత్వంలో సాగే లీలావినోదంలో మనమంతా పాత్రలు, పాత్రధారులమే!
చివరికంటా గమ్యం చేర్చేవరకు మన చేయి విడవని సద్గురు సామ్రాట్టు 'సాయినాథుని' బిడ్డల విషయంలో అది మరింత అనుభవైకవేద్యం. ఎదురయ్యే ప్రతీ సంఘటనలో సద్గురు ప్రబోధం ద్యోతకమవుతూనే ఉంటుంది, అర్థం చేసుకోవాలని ఆశ్రితులు ప్రయత్నిస్తే! మరోసారి మన ఆలోచనలకు పూర్తి భిన్నంగా అనిపిస్తాయి ఎదుర్కొనే పరిస్థితులు.
"నా ఆజ్ఞ లేక ఆకైనా కదలదన్న" శ్రీసాయి మాటల వెలుగులలో మన మనో చీకట్లను తొలగించుకుంటే, ప్రతీ సంఘటన వారి సంకల్పంలోనే సంగమిస్తుంది, వారి ప్రతీ సందేశం సర్వవ్యాపకమవుతుంది, వారి ఆశయం ఎందరెందరినో స్పృశిస్తుంది, వరిస్తుంది, స్వీకరిస్తుంది, తీర్చిదిద్దుతుంది. ఆ గురుచంద్రుని ఆదర్శ పతాకను సాయిప్రేమ ఆకాశ వినువీధిలో ఎగురవేయడానికి సకలసృష్టి తన గమనాన్ని మార్చుకుంటుంది. ఆ మహితాత్ముని అడుగుజాడలలో నడిచే ప్రతీ జీవికోసం ప్రకృతి తపిస్తుంది. 'తండ్రికి తగ్గ బిడ్డలుగా' జీవిస్తూ, వారి చరణాలను అనుగమిస్తూ, సదా గురుస్మరణలో గడిపే బిడ్డలు "సాయిశరత్ భక్తవిజయు"లై జీవితాలను పండించుకోగలరు.



# సద్గురు చరణం

"ఆద్యంతాలు లేని ఈ పాదాలు పరమ పవిత్రమైనవి" అన్నారు శ్రీసాయి.
ఆది, అంతము లేని ఆ పాదాలను పట్టుకోవడమంటే మనలను మనం నిలబెట్టుకోవడమే కదా! తమ జీవితాన్నే తమ సమగ్రబోధగా మానవాళికందించిన వారి చరణాల వెంట నడవాలని తపించే వారిని ఆ శుభ్రమార్గాన నడిపించడానికి – తంతులుగా, క్రతువుల తంత్రులుగా, 'అడ్డులు'గా మారుతున్న 'ఆనంద'జీవనయానాన్ని మరోసారి మహిన సుస్థిరం చేసేందుకు ధవళకాంతుల తేజోపుంజమైన దివ్యత్వమే "శ్రీసాయినాథుని శరత్‌బాబూజీ" అనే మహిమాన్విత మానవరూపమై మన మధ్య వెలిసింది. వారి ప్రతీ మాట, వారు చూపిన బాట శ్రీసాయినాథుని బోధకు విజ్ఞానసర్వస్వమై విలసిల్లింది. సాయిపథాన అంటే సమగ్ర మానవ జీవనవిధానాన వారు చెప్పక విడిచిన అంశమే లేదు, ఆ చరణాలనంటి ఉండడమంటే వారు చూపిన బాటన శ్రద్ధ, సబూరీలతో నడవడమే. ఆ బాటన నడిచే జీవుల వరం, నడవాలని తపించే జీవుల ఆధారం, వారి వాగ్దానం –
"మీరు నన్ను పట్టుకున్నా చివరకు నేను పట్టించేది బాబా పాదాలనే!"



జరుగుతూనే ఉంది. ఇదే సంవత్సరంలో చిన్న చిన్న ఆలయాల్లో అర్చక స్వాములుగా దైవసేవ చేసుకుంటూ, సరియైన ఆదాయం లేని శివ, విష్ణు ఆలయాల అర్చకులకు ఉపకార వేతనాన్ని అందించడమూ, వారికి సంవత్సరానికొకసారి ఆలయ ఆగమాలను సభక్తికంగా నిర్వహించే విధానానికి వలసిన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. “ఆలయాలు ఆధ్యాత్మికతకు ఆనందానికి పట్టుకొమ్మలు, వాటి నిర్వహణ సామాజిక బాధ్యత అన్న విషయాన్ని మనం ఏనాడూ మరువరాదు” అన్న స్వామివారి సత్సంకల్పం ఇక్కడ స్పష్టమైన బోధ మనకు.

మఠ ప్రాంగణంలోని ఆదిశంకర మంటప పునర్నిర్మాణం స్వామివారి సూచనల మేరకు ప్రారంభమయింది ఈ కాలంలోనే. ఆ సమయంలో జరిగిన త్రవ్వకంలో గ్రానైట్‌తో చేయబడిన మరో మంటపము, అందుకొలువైన శంకరభగవత్పాదుల రూపం బయలు పడడము, దానిని పదవ శతాబ్దికి సంబందించినదిగా పురావస్తుశాఖ నిర్ధారించడమూ జరిగింది. దీనిని బట్టి పల్లవరాజులు ఈ కార్యక్రమాన్ని చేసారని స్పష్టమయింది. పురావస్తుశాఖ ఇంకా లోతుగా అధ్యయనం చేయడానికి, త్రవ్వకానికి స్వామి వారి అనుమతికోసం కోరడమూ, సురేశ్వరాచార్యుల సన్నిధానం ఉండటం వల్ల అక్కడ త్రవ్వవద్దని స్వామి వారు సూచించడమూ, వారి మాటను జవదాటక అధికారులంతా బాధ్యతగా మెలగడమూ జరిగాయి. స్వామివార్ల జన్మ ‘శతాబ్ది’ ఉత్సవాలకు రంగం సిద్ధమైంది ఈ సమయంలోనే.

**ఒక అత్యంత అరుదైన సందర్భం. తపస్సు, అధ్యయనం, అనుగ్రహం, దైవత్వం, మానవతా సౌరభం–ఇలా బహుముఖ తేజోపుంజముల విలసిల్లిన జగద్గురుచంద్రుల నూరు వసంతాలు నవ్య భారతం దర్శించుకునే అవకాశం సువర్ణ సమయమే. భగవంతుని ఉనికినే మరచిపోతున్న జనావళికి, దైవానుభూతిని ప్రత్యక్షంగా అందించి, ప్రతీ అన్వేషకునికి ఆదరవుగా, జిజ్ఞాసువుకు మార్గదర్శిగా, సామాన్య మానవుని కష్టాలను తనవిగా చేసుకొని ఈశ్వరుని అనుగ్రహాన్ని అనవరతం అందించే వారధిగా నిలిచి, తమ జీవితమంతా తమ గురువు నిలిపిన ఆదర్శం కోసమే త్యాగం చేసిన ఆ దీర్ఘాయుష్షుని శతాబ్ది మహోత్సవం భారతజాతి మొత్తానికి పండుగే కదా! ‘మనిషిని దైవంగా మలచేందుకు’ మహాత్ముడు తన జీవితాన్ని ధారపోస్తాడు గురువుగా! గురువును గుర్తించడము, గురువును సదా ‘గుర్తు’ ఉంచుకోవడమే మనం చేయవలసింది. ‘గమ్యం’ చేర్చే వరకు అవిశ్రాంతంగా అనుగ్రహించే గురుచంద్రుని చరణాలను శరణననడమే మానవజీవన విధి.** – గురుకృప




సంపుటి : 28
సంచిక : 1

జన్మదిన సంచిక
1 జనవరి 2025



గురుకృప






# సాయివంటి దైవంబు లేడోయి... లేడోయి...

ప్రజలందరి నోట సాయినామం పలకాలి!
సర్వత్రా సాయిరూపం రంజిల్లాలి!
ముజ్జగాలు సాయి మహిమతో ముప్పిరిగొనాలి!
సాయిపద రవళులు మన హృదయకుహరంలోని నిశ్శబ్దనిశీథిలో
ప్రతిధ్వనించాలి. ప్రణవనాద వీచికల్లా సాయిజ్ఞానసౌరభాలు
సర్వత్రా వ్యాపించాలి. ఆ సుజ్ఞానసౌరభాల ఆస్వాదనలో
మన మనసులు మత్తెక్కాలి!
సాయి ప్రేమామృతధారలు అంతటా నిరంతరం వర్షించాలి!
ఆ ప్రేమామృతధారలలో తడుస్తూ, ఆ జ్ఞానసౌరభాల మత్తులో
ఆనందంగా నర్తిస్తూ ‘సాయివంటి దైవంబు లేడోయి లేడోయి!’
అని అందరూ ఏకకంఠంతో గానం చేయాలి!
అదే నా ఆశ, ఆశయం, ఆకాంక్ష! అదొక మధురస్వప్నం.
ఆ స్వప్నసాఫల్యం కోసం శ్రీసాయినాథుని అనన్యప్రేమతో ఆర్ద్రతతో
ప్రార్థించడమే మనం చేయగలిగింది, చేయవలసింది. – శ్రీబాబూజీ

## లోపలి పేజీలలో



పథగామి – గురుకృప 4
శ్రీబాబూజీ అపరిగ్రహ నియమం ..... – గురుకృప 9
శుభ్రమైన ఓ రౌడీకథ –శ్రీబాబూజీ అనుగ్రహభాషణాల నుండి 13
19 గురు ‘బంధుత్వం’ - గురుతర ‘బాధ్యత’ – ‘దైవంతో సహజీవనం’ నుండి
21 సాయి ‘ప్రసాదమే’ ఆయన జీవితమంతా – డా॥ అనిల్, విజయవాడ
27 గురుకృపాలహరి – ‘గురుకృప

నిర్వహణ : గురూజీ ఆశీస్సులతో – గురుబంధువులు
GURUKRUPA
Printed at : Ramakrishna Printers, Visakhapatnam. Web : www.gurukrupa.info



## పథగామి

**మనః ప్రసాదః సౌమ్యత్వం మౌనమాత్మవినిగ్రహః ।**

**భావసంశుద్ధిరిత్యేతత్ తపో మానసముచ్యతే ॥**

మనస్సు తనకు తాను నిరంతరమయిన హాయిని అనుభవిస్తూ, తోటివారి యెడల సౌమ్యంగా వర్తించగలగాలి! కాని వాటి యెడల మౌనం వహించాలి! ఇంద్రియాలను అలవోకగా తనలోనికి స్వీకరించగలిగినదై ఉండాలి! పవిత్రమైన భావాలతో తేలియాడుతూ ఉండాలి! మనస్సు ఇలా తపస్సు చేయాలి!

ప్రతి చిన్నదానికి చిరాకుపడే వారుంటారు. అంతలోనే చికాకుపడే వారుంటారు. చిర్రుబుర్రు లాడుతుంటారు! లేదా నిట్టూరుస్తారు. విషాదవదనాన్ని పెడతారు. ఇన్ని కష్టాలు ఇంకెవరికీ లేవు. పగవారికి కూడా ఇలాంటి జీవితం వద్దు–అనుకొంటూ ఉంటారు. అలా అనుకోవడంలో ఒకానొక సంతృప్తిని పొందజూస్తారు. ఇవన్నీ కూడా మాటిమాటికీ చెదిరిపోతున్న, జారిపడుతున్న మనస్సు యొక్క స్థితులు. అలాకాక మనస్సును ప్రసన్నంగా ఉంచుకోవడం చేతకావాలి. హాయిగా ఉండటాన్ని అభ్యసించాలి. హాయిగా ఉన్నప్పుడే ఎటువంటి కార్యాలనైనా మనస్సు సాధించగలదు. ప్రతి చిన్న అంశము మన హాయిని చెదరకొడుతుంది అంటే ఏమనుకోవాలి! ప్రతిచిన్న అంశానికీ పడిపోవడమే! ఇది కూడనిపని. ఎటువంటి అంశమైనప్పటికీ మన స్థితినుండి జారిపడకుండా మనం సాధించగలగాలి, సన్నివేశపు తాకిడికి మనస్సు హాయిని కోల్పోవడం జరుగకూడదు, హాయిని కోల్పోయిన తరువాత మనస్సు సాధించగలిగినది లేదు. **సాయి అంటే హాయి.** కనుక మనసులో సాయి ఉంటే హాయే కదా! అదే మన సంపద కావాలి. అప్పుడే మనం సాయిపథంలో వున్న వారం. అందరికీ మనం బాబా వా(వరం!)రము.

నిజానికి సమస్యలున్నాయా? లేవు! మనం తట్టుకొంటే అది సన్నివేశమంటున్నాం. మనం తట్టుకోలేకపోతే అదే సన్నివేశాన్ని సమస్య అంటున్నాం. మనం హాయిని కోల్పోయిన వేళ సన్నివేశం సమస్యగా మనకు గోచరిస్తుంది. గమనించండి! కనుక తట్టుకోవడంలో ఒడుపును చూపాలి. సన్నివేశాలే గాని సమస్యలు లేవని మనకు స్పష్టం కావాలి! మనస్సు హాయిని కోల్పోకుండా, స్థాయిని కోల్పోకుండా ముందుకు సాగడమన్నది మనకు అభ్యాసం కావాలి. అది మన స్వభావం కావాలి!

తోటివారి యెడల ప్రవర్తించేటప్పుడు సౌమ్యంగా ప్రవర్తించాలి అంటే వారిని అర్థం





ఇలా ప్రతీ రంగంలోని విశేషజ్ఞులంతా స్వామివారి దశాబ్ద సాన్నిధ్యాన్ని అనుభూతిప్రదం చేసుకున్నారు.

1984వ సం॥లో శ్రీమఠప్రాంగణం వేంచేసిన నాటి నుండి 1990వ సం॥ వరకు స్వామివారు తమ నిత్య అనుష్టానాన్ని ఎంతో నియమంగా చేస్తూనే ఉన్నారు. నాటికి వారికి 97 సం॥ల వయస్సు అని మనం గమనించుకోవాల్సిన విషయం. సూర్యోదయానికి పూర్వమే గంటసేపు జపం, కాలకృత్యాలు, అనుష్టానము, ఆత్మపూజ, మఠ ప్రాంగణంలోనే కొలువైన ఆదిశంకరుల పూజ, వందలాదిగా వేచి చూస్తున్న భక్తజనులకు దర్శనానుగ్రహము. శుక్రవారమైతే తప్పక కామాక్షీ దర్శనము. అంతేవాసులు దినపత్రికల విశేషాలను స్వామివారికి నివేదించడము, వారి ఆసక్తిననుసరించి వారు కొన్ని గ్రంథాల అధ్యయనము జరుగుతూనే ఉన్నాయి. సుమారు శతాబ్ది వసంతానికి దగ్గరగా ఉన్న ఆ మహోన్నత మానవతా శిఖరం – ఆశ్రితులై వారి చెంతకు చేరుతున్న అందరినీ దర్శనంతో అనుగ్రహించి ప్రేమగా వారి వినతులన్నీ స్వీకరించి కుశల ప్రశ్నలడిగి, సాంత్వన చేకూర్చి, నిశ్చింతను, మోదాన్ని కలిగించి, ఆశీర్వదించి పంపేవారంటే అది దైవసంకల్పం కాక మరేమని అర్థం చేసుకోగలం.

కాంచీపురం తిరిగి వచ్చిన కొన్ని నెలల తర్వాత వచ్చిన రాజరాజచోళుని సహస్రాబ్ది వసంతాన్ని పురస్కరించుకొని తంజావూరులోని వారి విగ్రహానికి బంగారు కిరీటాన్ని ధరింపచేసారు స్వామి. అంతేకాక వారిచే నిర్మింపబడ్డ బృహదీశ్వరాలయ నిత్యకైంకర్యాలకై అవసరమైన ఏర్పాట్లు ఓ వంక చేయిస్తూనే సన్నిహితుల చేత ఆ కార్యక్రమం సజావుగా కొనసాగుతుండేందుకు కావాల్సిన మూలనిధి ఏర్పాట్లకు పురమాయించారు స్వామి. 1986వ సం॥లో హరిద్వార్ వెళ్ళిన సన్నిహిత భక్తులు కొన్ని వందల రాగి పాత్రలతో పవిత్ర గంగాజలాలను స్వామివారు గంగా స్నానం చేసేందుకు వీలుగా తీసుకుని వచ్చారు. చిరునవ్వుతో వారిని దీవిస్తూనే "వెయ్యి సంవత్సరాల పూర్వం రాజరాజ చోళుడు బృహదీశ్వర ఆలయంలో ప్రతిష్టించిన ఆ పరమేశ్వరునికి ముందుగా అభిషేకం చేయండి, ఆ తర్వాత మాత్రమే నేనూ ఆ పవిత్ర నదీ జలాలను స్వీకరిస్తాను" అని స్పష్టం చేయడంతో వారి ఆజ్ఞను అంతే శ్రద్ధతో పాటించారు భక్తజనులు. దుర్భిక్షంతో అల్లాడుతున్న గంగైకొండ ప్రాంతంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని బృహదీశ్వరునికి అన్నాభిషేకం చేయమని సూచించారు స్వామి. ఒక చిన్నపాటి కార్యక్రమంగా ప్రారంభమయిన ఈ సందర్భం నేటికీ ఎంతో పెద్ద ఉత్సవంగా



చూపులకందేది కాదు, పదాల అమరికకు కురిదేరి కాదు. ఆ భావం అవ్యక్తం, ఆ అనుభూతి – అఖండానంద ఆరామం, తలపుల విరామం. భరతజాతి భాగ్యం, జనులు యుగయుగాలుగా భగవచ్చింతనలో తమ జీవితాలను కొంతన్నా సార్థకం చేసుకున్నారు. ఆ పెద్దలు చూపిన అడుగుజాడలు, అన్వేషణా మార్గాలు, సాధనా పద్ధతులు వెరసి కొన్ని తరాల సత్యాభిలాష, నేటికీ మనలోనూ 'వెలుగొందుతోంది'. ఋణానుబంధమో, ప్రేమ సంబంధమో, పేరు ఏమైతేనేమి 'పెన్నిధి'లా గురుస్వరూపం మాత్రం కొన్ని జీవులను తన చెంతన చేర్చుకుంటుంది. 'గమ్యం' చేరే వరకు తోడుగా నిలిచే గురువు – ఆశ్రయించిన బిడ్డలకు సమకాలీన, సంస్కారానుగుణంగా సద్గ్రంథపఠనం, మహాత్ముల సన్నిధాన సందర్శనం, 'ప్రేమను వ్యక్తీకరించే' క్రమానికి అనుగుణమైన సాధనామార్గం ప్రసాదిస్తాడు. అందిపుచ్చుకుని 'ఒక్క అడుగు' వేయ సంకల్పించిన ప్రతీ అన్వేషి కోసం పది అడుగులు వేస్తాడు గురువు. కలియుగపు కామినీ, కాంచనాల కోరల్లో మనిషి – 'దైవం' ఉనికిని మరచిపోకుండా ఉండేందుకు శ్రీసాయిబాబా, శ్రీపరమాచార్య, శ్రీబాబూజీ వంటి సద్గురుచంద్రుల రూపంలో ప్రభవిస్తూ దుఃఖనివృత్తికి, పరమానందప్రాప్తికి అతి సులభమైన మార్గాలను అవ్యాజప్రేమతో అందిస్తున్నారు, అక్కున చేర్చుకుంటున్నారు, అనుక్షణం కాచుకుంటున్నారు.

ఇంతకు ముందు సంచికలో పంచుకున్నట్లు 1984వ సం॥ స్వామివారు తమ విజయయాత్రను పూర్తి చేసుకొని కంచి మఠ ప్రాంగణానికి వేంచేసాక 1987వ సం॥ చాతుర్మాస్యం, కంచికి దగ్గర్లోని ఓరిక్కైలో ఉన్న రెండు నెలలు తప్ప మిగిలిన సమయం, మొత్తం మఠంలోనే ఉన్నారు. అలా దశాబ్దకాలం ఎంతో ఉత్సవ, ఉత్సాహభరితంగా సాగింది ఆ సమయం. అస్తమయం లేని సూర్యునిలా శ్రీవారి అనుగ్రహకిరణాలు పీడిత, బాధతప్త, రుగ్మతులకు గురైన ఎందరో భక్తులకు విశ్రాంతిధామంగా, శాంతిని ప్రసాదించే శక్తివంతమైన అయస్కాంత ప్రేమక్షేత్రంగా స్వామివారి దివ్యసన్నిధి అలరారింది. సాధకులు, జిజ్ఞాసువులు ఆ తపస్వి భౌతిక సాన్నిధ్యాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఎంతో మంది విదేశీయులైన సత్యాన్వేషణాసక్తులు కూడా ఆ సన్నిధిని చేరి ఆనంద పరవశులయ్యారు. అంతేనా! మేము మాత్రం ఎందుకు వదులుకోవాలి ఆ 'నడయాడే దైవపు' వినిర్మల, విశేష సాన్నిధ్యపు అనుభూతినంటూ దేశాధినేతలు, ప్రధానమంత్రులు, రాజకుటుంబీకులు, పారిశ్రామికవేత్తలు, అధికార, అనధికారులు, ఎందరో న్యాయమూర్తులు, బహుభాషా కోవిదులు, ప్రఖ్యాత కళాకారులు





చేసికొనేటందుకు ప్రయత్నించాలి ! వారిలోని తప్పులు పట్టడం తగ్గాలి! అలా జరిగినప్పుడు తోటివారు మానసికంగా ఎంత బాధపడతారు అన్నది మనకు తెలియాలి! సౌమ్యంగా వారికి తెలియజెప్పడం అన్న ఒడుపును మనం అభ్యసించాలి!

అలాగే తోటివారిని గూర్చి కానివి ఊహించకూడదు, పుకార్లు మొదలయినవి తొందరపడి నమ్మకూడదు. వారిని చిన్నచూపు చూడకూడదు. కొంతమంది ఎదుటివారు ఎక్కడ దొరుకుతారా, తప్పులెంచడానికి అని చూస్తుంటారు. ఆ అవకాశం కోసం కనిపెట్టుకొని కాచుకొంటారు. అలాంటివి చేయకూడదు. ఒకరి మీద పెట్టి ఒకరిని నిందించే వారుంటారు. వ్యంగ్యార్థాలతో సన్నాయినొక్కులు నొక్కేవారుంటారు. నవ్వుతూ, నవ్వుతూనే అవతలివారిని కుళ్ళబొడిచే వారుంటారు. మరొకరి గురించి చెడు చెప్పడంలో ఆనందించే వారుంటారు. ఇలాంటివాటి నుండి బయటపడాలి. మనస్సు ఎదుటివారి యెడల సౌమ్యస్థితిని పొందాలి. వారూ మనలాంటి వారేనని తెలిసి తప్పొప్పుల పట్టికను ప్రక్కకుపెట్టి ప్రేమతో వారిని పలకరించడం మనకు చేతకావాలి. వారిలోని మంచివైపుకు చూస్తూ, దానిని పెంచే మార్గాన్ని అన్వేషించాలి. వంకాయలాంటి దాంట్లో పుచ్చును తీసివేసి మిగిలిన దానిని పుచ్చుకుంటున్నాం. **మనిషికి తోటిమనిషి ఒక వంకాయ పాటి కూడా చేయడా?** ఆలోచిద్దాం! తోటివారిని ఆదరిద్దాం!

మనవి కాని అంశాల యెడల మనస్సు మౌనాన్ని వహించడం మరొక అంశం. ఏది కర్తవ్యమో అది మనస్సు ముందు నిలుస్తూ ఉండాలి. కర్తవ్యం కానిది మనస్సునకు కనబడే స్థితి ఉండకూడదు. లోకంలో అనేక అంశాలు ఉంటాయి. అందులో మన కర్తవ్యానికి కావలసిన అంశాలను మాత్రమే మనస్సు స్పృశించాలి. మిగిలిన అంశాల యెడల మౌనాన్ని పాటించాలి. గిన్నెను పొయ్యిమీద పెట్టి, గభాలున వెళ్ళి కావలసిన నూనెను పట్టుకురమ్మన్నది తల్లి. ఆ కొడుకు సీసా పట్టుకొని బయలుదేరాడు. కొద్ది దూరం నడిచేటప్పటికి అక్కడ గారడీవాడు గారడీ చేస్తున్నాడు. కుర్రవాడు అక్కడ నిలబడిపోయాడు. కాసేపటికి ఒక చేతిలో సీసా వేలాడుతున్నది, మరొక చేతిని నోట్లో పెట్టుకొని చీకుతూ ఉన్నాడు వాడు. చీకూ చింతా కనబడటం లేదు. ఇక్కడ గిన్నె మాడుతున్నది. నూనెరాదు. ఈ సన్నివేశంలో ఏం జరిగింది. కుర్రవాడి మనస్సు గారడీ యెడల మౌనాన్ని వహించలేకపోయింది. దానితో కర్తవ్యం మనసు నుండి జారిపోయింది. మనలో ఎక్కువమందిలో జరుగుతున్నదిదే. కాని అంశాలలో మనస్సు తేలియాడుతుండగా, కర్తవ్యం కనుమరుగైపోతూ ఉంటుంది. కనుక మౌనం



అత్యంత ఆవశ్యకం! ఏది మన జీవిత కార్యమో, దాని యెడల మనస్సు నిలబడాలి! మిగిలిన వాటియెడల మౌనాన్ని వహించాలి. అప్పుడు మాత్రమే మనం జీవిత కార్యాన్ని సాధించగలుగుతాం!

పైకి చూడటానికి అన్నీ పనులలాగానే కనబడతాయి. ఏదో చేస్తున్నట్లే ఉంటుంది. ఊరికే కూర్చున్నామా అనిపిస్తుంది. ఏదో జరుగుతున్నట్లే ఉంటుంది. సాధింపబడుతున్నట్లే కనబడుతుంది. కాని పరిశీలనగా చూడాలి! రోజు మొత్తం మీద మన కర్తవ్యం యెడల మనం ఎంతవరకు శ్రద్ధ కలిగి ఉన్నామో గమనించగలగాలి! ఎంత సమయాన్ని దానికి కేటాయించగలిగామో గమనించగలగాలి అప్పుడు తెలుస్తుంది. మనకు మౌనం ఎంతవరకు చేతనవుతున్నది అన్నది. మౌనం అంటే మాట్లాడకుండా ఉండడం కాదు. మాట్లాడాలని అనిపించక పోవడం అంటారు శ్రీరమణులు.

మౌనం మానసికమైనదేగాని కంఠగతమైనది కాదు. గొంతుతో మాట్లాడకపోవడం మౌనమనిపించుకోదు. మన మునులందరూ చక్కగా మాట్లాడారు. విద్యార్థులకు పాఠాలు చెప్పారు. గ్రంథరచనలు చేశారు. గమనించండి. మరి మునులు అంటే మౌనాన్ని వహించిన వారు అని కదా! ఏమంటారు? వారు **మానసికంగా తమవి కాని అంశాల యెడల మౌనాన్ని వహించగలిగిన మహనీయులు.** ఇది తెలియక కొందరు వారానికొకరోజు మాట్లాడటం మానేసి, మనస్సు పెట్టే గోలకు తట్టుకోలేక బాధ పడుతుంటారు. చీటీల మీద వ్రాసిస్తూ ఉంటారు. చీటికి మాటికి **సైగలు** చేస్తూ ఉంటారు. ప్రక్కవాళ్ళకు అవి తెలియక గోల చేస్తుంటారు. అదికాదు ఇది అని **సైగలు** చేస్తూ తిప్పలు పడుతుంటారు. అప్పుడేం చేయాలి! వారి యెడల మనం మౌనం వహించాలి! అంతే!

ఒకాయన వారానికొకరోజు మాట్లాడకూడదు అనుకొన్నాడు. ఆ రోజు ఏమిటి అన్నది ప్రకటించాడు. ఆ ప్రకటించడం వల్ల కథ వికటించడం జరిగింది. ఒకతను ఇతని దగ్గర డబ్బు తీసికొని ఎంతకూ ఇవ్వడం లేదు. వెతికినా కనబడడు. అలాంటివాడు ఈయన మౌనవ్రతాన్ని గమనించాడు. ఆ ఒక్కరోజున మాత్రం ఆ ఇంటిముందు నిర్భీతిగా నడవసాగాడు. నిదానంగా కూడా నడవసాగాడు ఇప్పుడు మౌనమేం కావాలి? ఎన్నడూ దొరకని వాడు దొరుకుతున్నాడు. వ్రతం అడ్డు వస్తోంది. వ్రతం చెడకూడదు. అప్పు మాత్రం రావాలి! ఏం చేయాలి! మనస్సు వత్తిడి పడుతోంది. “సైగలతో” ప్రక్కనున్న వాడిని పిలుస్తాడు రోడ్డుమీద ఉన్నవాణ్ణి చూపిస్తాడు. వాడికేమో ఏమీ అర్థం కాదు. ఇంకా అర్థం కాలేదా అని గుడ్లురిమి చూస్తాడు. కళ్ళు ఎర్రబడుతున్నాయి తప్ప పని జరగడం





సేవాపథమే హృదయ స్పందనగా ఆయన జీవితం సాగడమేమిటి... ఆయన జీవితమంతా “సాయిప్రసాదం” కాక మరింకేమిటని అనిపించక మానదు.

ఏది ఏమైనా మా నాన్న సాయిప్రసాద్‌గారు ధన్యజీవి. సాయిఊసులో సాయిధ్యాసలో తమ జీవితాన్ని గడిపిన ఆ ధన్యజీవి శాశ్వతంగా నవంబర్ 23, 2024న సాయినాథుని దివ్య పాదాలలో, గురుదేవుల పవిత్ర హృదయంలో శాశ్వతంగా ఐక్యమయ్యారు.

భౌతికంగా ఆయన మాకు దూరమైనా... ఆయన పంచిన ప్రేమను చివరి శ్వాసవరకు మర్చిపోలేము. ఆయన చూపించిన సద్గురుప్రేమ మార్గంలో అలుపెరుగని ప్రయాణమే మేము చేయగలిగింది, చేయవలసింది. అనారోగ్యంతో శరీరం సహకరించక చివరి రోజుల్లో శిరిడీకి రాలేని పరిస్థితుల్లో ఆయన పడిన బాధ నాకు మాత్రమే తెలుసు.

ఆయన మాకు శాశ్వతంగా దూరమయ్యారనే బాధ కంటే... ఆయన బాధనుండి విముక్తి కలిగి మరెక్కడో జన్మించి సద్గురు ప్రేమికునిగా మరింతగా గురువుగారి సేవ చేసుకుంటూ ఉంటారని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. ఆ భాగ్యాన్ని మా నాన్నగారికి కలుగచేయమని బాబా గురుదేవులను హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను. మనందరికీ ప్రియమైన తండ్రి అయిన గురువుగారి పట్ల మా ప్రేమ మరింత పెరిగేలా ఆశీర్వదించమని ఆ సాయినాథుని అర్థిస్తూ...

**– డా॥ అనిల్, విజయవాడ**

## గురుకృపాలహరి

**మహాత్ముడు మహిన వెలసేది మానవజాతికి మహోపకారం చేయడానికే**

సర్వసాక్షిగా సమస్తాన్ని దర్శించగలిగి, సర్వకర్తగా సర్వులను పాలించగలిగి, ఓ వంక సకలజీవ భారాన్ని వహిస్తూనే తానూ అందరిలో ఒకడిగా మెలుగుతూ, సద్ధర్మమేదో తన ఆచరణ ద్వారా తెలియచెపుతూ “మనిషి దైవంగా ఎదిగేందుకు” బాసటగా నిలుస్తాడు, మహాత్ముని రూపంలో వేంచేసిన దైవం. కంటిచూపుకు నోచుకోని జీవి కూడా నిప్పు చెంతకు చేరితే ఆ వేడిని ఎలా అనుభవిస్తుందో, అదే విధంగా దైవస్వరూపం – మహాత్మునిగా అవనికి వేంచేసిన సమయాన జనసామాన్యుల మనములకు అట్టి శీతల స్పర్శ, తెలియకనే అనుభూతికి రాగలదు. ఆ మహాత్ముని దివ్యసన్నిధి స్పర్శ



సత్సంగాలు చేయడం మాత్రమే కాకుండా... సత్సంగంలోని గురుబంధువుల కష్టాలు చిట్టా రాసుకుని వెళ్లి మరీ గురువుగారిని వారి కష్టాలన్నీ తీర్చమని ప్రాధేయపడేవారు.

ఎంతోమందిని బాబా దగ్గరికి, గురువుగారి దగ్గరికి వెళ్లి మీ జీవితాల్ని బాగు చేసుకోండి అని ప్రేమతోనూ, కోపంతోను చెప్పి సాయిపదసన్నిధి దాకా తీసుకెళ్లిన స్నేహశీలి మా నాన్నగారు. తాతగారి మరణానంతరం కుటుంబ బాధ్యతలను మోయడమే కాకుండా కుటుంబ సభ్యులందరూ కూడా బాబా, గురుదేవుల పాదాలు పట్టుకునేలా తీర్చిదిద్దిన ప్రేమశీలి మా నాన్నగారు. ఈనాడు ఎంతో మంది గురుబంధువులు, కుటుంబసభ్యులు మా మీద ఇంత ఆదరాభిమానాలు చూపిస్తున్నారంటే అందుకు మా నాన్నగారి పట్ల వాళ్లకి గల ప్రేమే కారణం.

గురువుగారు సాయిపథంలో తొలి అడుగులు వేయించిన వాళ్ళల్లో ముఖ్యంగా మా నాన్నగారు, సాయివరప్రసాదరావుగారు, నారాయణరావుగారు, భానుమూర్తిగారు, గుప్తాగారు, డాక్టర్‌గారు ఇలా కొంతమంది పెద్దవాళ్లతో కూడిన బృందాన్ని చూస్తూ పెరిగాం మేము. ఎన్నో రాత్రులు గురువుగారి సత్సంగాలు విన్న భాగ్యశాలురీ బృందం. నా దృష్టిలో వాళ్ళది ఒక స్వర్ణ యుగం. గురువుగారితో మాట్లాడుతూ... గురువుగారు వేసిన ఛలోక్తులకు పగలబడి నవ్వుకుంటూ... గురువుగారి పాదాలు పట్టుకుంటూ... గురువుగారితో కలిసి భోజనం చేస్తూ... గురువుగారితో పాటు పర్యటిస్తూ... అనంతంగా ప్రసరించే గురువుగారి ప్రేమను వ్యక్తిగతంగా అనుభవిస్తూ... చేసిన తప్పులకు గురువుగారి చేత చీవాట్లు తింటూ... కన్నీళ్ళతో ఆయన పాదాలు కడుగుతూ... ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతూ... ఆ సద్గురుదేవుని స్వర్ణయుగపు కాంతులలో మెరిసి, మురిసిపోయేవారు వారందరూ. వాళ్ళందరినీ చూస్తే ఈనాటికీ నాకు అంతులేని ఆనందం. వాళ్ల నుండి గురువుని ఎలా సేవించాలో నేర్చుకున్నాను, ఎలాంటి తప్పులు చేయకూడదో కూడా నేర్చుకున్నాను.

ఏదేమైనా సాయిప్రసాద్ అనే ఒక దారం ద్వారా లాగబడ్డ పిచ్చుకనే నేను కూడా. మా నాన్నగారిని ఒక తండ్రిగా ఎంత ప్రేమిస్తానో... ఒక గురుప్రేమ పిపాసిగా, సద్గురుపద సేవకునిగా ఆయనను మరింత ఎక్కువగా ప్రేమిస్తాను. మొత్తంగా, సాయిప్రేమాంబుధి ఆధారంగా మా నాన్నగారి జీవితాన్ని అవలోకిస్తే... పుట్టిన వెంటనే సాయిప్రసాద్‌గా నామకరణం చేసుకోవడం ఏమిటి... ఏ పరిచయం లేని సాయిబాబా పట్ల జిజ్ఞాస కలగడం ఏమిటి... గురుదేవుల రూపంలో ఆ సాయినాథుడే ఆయనను తమ చెంతకు చేర్చుకొని ఉద్ధరించడమేమిటి... సాయిలీలా గానమే ఊపిరిగా, సద్గురు





లేదు. రక్తపోటు పెరుగుతున్నది. ప్రయోజనం మాత్రం దక్కడం లేదు. ఆ మనస్సు ఎప్పటికి కోలుకొంటుంది? కోలుకొనేలోపు మళ్ళీ ఆ రోజు వస్తుంది. మళ్ళీ అతను రోడ్డుమీద నుండి వెళుతుంటాడు. మళ్ళీ ఇంత కథా జరుగుతుంది. ఇంత వ్యథ అనుభవానికి వస్తుంది. **దీనినంతటినీ మౌనమందామా? కాదూ అతనిని మానమందామా మీరే చెప్పండి!** మనస్సు సిద్ధం కాకుండా మాటను ఆపితే, కథ ఇంత దుర్భరంగా ఉంటుంది. ఇంతకూ మౌనాన్ని అభ్యసించవలసినది మనస్సు!

మనస్సు మౌనం వహించాలి అంటే పంచేంద్రియాలు దాని వశంలో ఉండాలి. అలవోకగా అనాయాసంగా మనస్సు వాటిని తనలోనికి స్వీకరించగలిగి ఉండాలి. తాబేలును చూడండి! కాని పరిస్థితులు వచ్చినప్పుడు తన అవయవాలను తనలోనికి రక్కున ముడుచుకొంటుంది. పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని గమనించగానే మళ్ళీ చరచరా నడిచిపోతూ ఉంటుంది. మనం ఆ తాబేలుగా ఉండాలి. ఇంద్రియాలు తాబేలు అవయవాలలా సమయాన్ని బట్టి, సందర్భాన్ని బట్టి మన మాట వినాలి! ఆ వినడం అనాయాసంగా జరగాలి! అప్రయత్నంగా జరగాలి. జరుగుతున్నట్లు తెలిసే లోపల జరగాలి. ఏ మాత్రం శ్రమ కలుగకూడదు. వ్యవధానం ఉండకూడదు. అలాంటి స్థితి అభ్యాసం కావాలి. సందర్భోచితమైన ప్రవర్తన అన్నది అప్పుడే సాధ్యమవుతుంది. పాత్రపోషణ అప్పుడే రక్తి కడుతుంది. ఈ శిక్షణ లేకపోతే కొంతదూరం వెళ్ళిపోయాకగాని, దారి తప్పామని తెలియదు. అప్పుడు సర్దుకోవడం కష్టమవుతుంది. ప్రతీసారీ సన్నివేశం ఇలా దారి తప్పుతోంది అనుకోండి. జరిగిన తప్పులు దిద్దుకోవడానికే జీవితం చాలదు. స్వధర్మాన్ని నిర్వహించేటందుకు సమయముండదు. చేసిన తప్పులను దిద్దుకొంటూ, దిద్దుకోలేక క్రిందా, మీదా పడుతున్న వారు మనలో ఎంతమందిలేరు. మనస్సు సమయానికి తగినట్లు ఇంద్రియాలను నడపకపోవడంచేత ఇలాంటి ఇబ్బందులు వస్తూ ఉంటాయి. నడపడం చేతనయినకొద్దీ తప్పులు తగ్గుతాయి. కర్తవ్య నిర్వహణ జరుగుతుంది. కర్తవ్య నిర్వహణ జరుగుతున్నకొద్దీ మనస్సునకు తృప్తి దొరుకుతుంది. ముక్త స్థితి అనుభవానికి వస్తుంది. **దైవానుసంధానానికి దారి దొరుకుతుంది.**

ఇంతవరకు చెప్పబడిన దివ్యమైన లక్షణాలు మనస్సుకు అలవడాలంటే మనస్సు పవిత్రమైన భావనలతో నిరంతరం తేలియాడుతూ ఉండాలి. మహనీయుల వాక్యాలు మనస్సులో మెదులుతూ ఉండాలి. వారి జీవిత సన్నివేశాలు నిరంతరం మనస్సు చేత స్మరింపబడుతూ ఉండాలి. దివ్యగాథలు,



దివ్యబోధలు, దివ్యలీలలు మనస్సును ఎల్లవేళలా పొదుగుతూ ఉండాలి. అప్పుడు ఆ మనస్సు నుండి వచ్చే ఆలోచనలు కూడా దివ్యమైనవై ఉంటాయి. సవ్యమైనవై ఉంటాయి. లోకశ్రేయస్సును ఒనగూర్చగలిగినవై ఉంటాయి. దేవుని ప్రణాళిక నుండి అందుకొంటున్నవై ఉంటాయి. అలాంటి దివ్యస్థితిలో మనస్సు తన తపస్సును కొనసాగించాలి! అందుకే సత్సంగం చేస్తే ఆలోచనా తీరు మారాలి అంటారు శ్రీబాబూజీ.

అగరువత్తిని వెలిగిస్తే చుట్టుపక్కల వాతావరణం ఎలా పరిమళిస్తుందో మనకు తెలుసు. మంచిపూవు వికసిస్తే ఆ చుట్టుప్రక్కల ఎంత ఆహ్లాదకరంగా మారుతుందో మనకు తెలుసు. పవిత్రమైన భావనలతో తేలియాడుతున్న మానవుడు అలాంటివాడు. తన పరిసరాలను వెలుగులతో నింపగలిగిన వాడు. తెలియని హాయిని ఆ ప్రాంతానికి చేకూర్చగలవాడు. సుఖసంతోషాలతో ఆ పరిసరాలను పరవశింపజేయగలిగిన వాడు. శాంతి సౌభాగ్యాలను అందించగలిగిన వాడు. వారున్న చుట్టుప్రక్కల ఏదో ఒక తెలియని తృప్తి అందరి మనస్సులకు అందుతూ ఉంటుంది. భావసంశుద్ధి వలన ఇంతటి పరమార్ధం ఒనగూడుతుంది.

ఈ జీవితం బాబా ఇచ్చింది అంటున్నాం కదా! మరి బాబా వైభవం వ్యక్తం కావాలి కదా! అందుకు ఒక్క అడుగు వేయమన్నారు కదా బాబా! అ ఒక్క అడుగు వేద్దాం! ఆ అడుగుకి, బాబా పది అడుగులు వేసి బాబా ఇచ్చిన ఆనందజీవనం అనే ప్రసాదాన్ని నిరంతరం సాటివారికి, తోటి వారికి పంచడంలో బాబా వైభవం వ్యక్తమై, తండ్రికి తగ్గ బిడ్డలుగా నిలవగలం.

పని చేయి.. పని చేయడమనేది ఒకరి నుండి ఒకరు ప్రేమను పొందడానికే. ఆ ప్రేమను పంచుకోవడానికే. ఈ సూక్ష్మాన్ని నిరంతరం గమనికలో ఉంచుకోవాలి. పరస్పరత్వం... పరస్పరం ప్రయోజనం పొందే అవకాశం ఒకటి ప్రకృతిమాత సంకల్పించింది. మానవుడికి జీవనయాత్రలో మిగిలిన జీవరాశి సోదరవర్గంగా సహకరిస్తుంది. ఆ సోదర వర్గ పరిణామానికి మానవుడు దోహదం చేసిన వాడవుతాడు. మనకు తెలిసినా, తెలియకపోయినా మన మీదుగా నడుస్తున్న కథ ఇది. కనుక సృష్టిలోని ప్రతి అంశాన్ని సోదర భావంతో చూసి ప్రేమించగలగడం మనకు చేతకావాలి. మిగిలిన సృష్టి నుండి అలాంటి ప్రేమను పొందగలగడం కూడా మనకు చేతకావాలి. ఇంతకంటే తపస్సు ఇంకేముంటుంది!

– సంకలనం : **గురుకృప**





మరిపించేంతలా ఆ ప్రేమ మాకు అనుభవమయ్యేది, ఇప్పటికీ అనుభవమవుతూనే ఉంది. గురువుగారు బాబానో, దైవమో, మహాజ్ఞానో... వీటితో సంబంధం లేకుండా ఆయనంటే నాకు అమితమైన ఇష్టం ఏర్పడింది. ఆయనను నా తండ్రిలానే నేను భావించేవాడిని, ఇప్పటికీ అదే భావన నాలో నిలబడిపోయింది. నా పదవ తరగతి తర్వాత మా నాన్నగారి స్థానంలో గురువుగారు వచ్చేశారు. మా జీవిత సర్వస్వం ఆయనే అయ్యారు. నాకీ భాగ్యాన్ని కలగజేసిన మా నాన్నగారికి నేను జన్మజన్మలకి ఋణపడి ఉంటాను.

ఇక్కడ గురుదేవుల ధర్మపత్ని, అందరికీ అమ్మగారైన శ్రీమతి అనసూయమ్మగారు పోషించిన పాత్ర ఎంత చెప్పుకున్నా తక్కువే. అమ్మగారికి నేను ఐదేళ్ల వయసు నుండే తెలుసు. బహుశా మా తరంలో అమ్మగారు మొదట చూసింది నన్నే అని చెప్పుకోవడానికి నేను గర్వపడతాను.

మేము ఎప్పుడు గురువుగారి దగ్గరికి వెళ్లినా మాకు ఏదో ఒకటి తినడానికి పెట్టకుండా మమ్మల్ని పంపేవారు కాదు అమ్మగారు. వారు మాపై చూపించిన ప్రేమను మాటల్లో చెప్పలేను. అటు బాబా, గురుదేవుల సేవ చేసుకుంటూ, చిన్నారితల్లి, మా చెల్లి శృతి ఆలనా పాలనా చూసుకుంటూ, మా అందరి బాగోగులు చూసుకుంటూ, ఇటు స్కూలు వ్యవహారాలలోనూ ముఖ్య భూమిక పోషిస్తూ వారు పోషించిన పాత్ర నిరుపమానం. గురుదేవులతో సత్సంగాలన్నీ రాత్రిపూట ఎక్కువగా జరిగేవి, ఎంత రాత్రి అయినా, ఎంతమంది ఉన్నా, చిరునవ్వుతో, ప్రేమతో గురువుగారితో పాటు అక్కడున్న వారందరికీ వండి పెట్టేవారు ఆ మహాతల్లి. ఇటు పిల్లలమైన మా అందరితో ఎంతో ప్రేమగా ఉంటూ ఎప్పుడూ మాకు రకరకాల వంటలు చేసి పెడుతూ, మాకు క్రమశిక్షణ నేర్పుతూ మా అందరికీ మరో తల్లి అయ్యారు అమ్మగారు.

అదేవిధంగా మాకన్నతల్లి శ్రీమతి శ్యామలమ్మ గారి గురించి కూడా ఇక్కడ చెప్పుకోవాలి. బాబా,గురుదేవుల సేవకోసమని, సత్సంగాలకోసమని, ఉద్యోగ నిర్వహణకోసమని నాన్నగారు ఎప్పుడూ ఇంటిపట్టున ఉండేవారు కాదు. తాను ఉద్యోగం చేస్తూ మా ఇద్దరి ఆలనా పాలన చూసుకుంటూ మా నాన్నగారికి అన్ని విధాలా సహకరించింది మా అమ్మ. అమ్మానాన్నల పదవీ విరమణ తర్వాత ఆమె లేకుండా ఒక క్షణం కూడా గడపలేదు మా నాన్నగారు. నాన్నగారి చివరి రోజుల్లో ఆయనకు కూడా ఆమె అమ్మ అయిందని చెప్పుకోవడం అతిశయోక్తి కాదేమో. అలా మా జీవితాల్లో ఇద్దరు తండ్రులు, ఇద్దరు తల్లుల ప్రేమను పొందిన భాగ్యం మాకు దక్కింది. నాన్నగారు కేవలం



ఎంసెట్ కోచింగ్ సెంటర్లు అప్పుడే ప్రారంభమవుతున్న ఆ సమయంలో మ్యాథ్స్ ఎంతో బాగా చెప్పగల నాన్నగారికి లక్ష రూపాయల జీతంతో అవకాశాలు వచ్చినా గురువుగారు వద్దనడంతో వాటిని తృణప్రాయంగా వదిలేసి బాబాసేవకి, గురువుగారి సేవకి తమ జీవితాన్ని అంకితం చేశారు. గురువుగారి ఆదేశంతో అటు వెంకటగిరిలోను, ఇటు కందుకూరులోనూ ఒక ఉద్యమంలా ఆయన సత్సంగాలు నిర్వహించేవారు. గంభీర స్వరంతోను, అద్భుతమైన వాక్పటిమతోను, లోతైన అవగాహనతోనూ... బాబా గురించి, గురువుగారి గురించి నాన్నగారు చేసిన సత్సంగాలు ఎంతోమంది బాబా, గురుదేవుల వైపుకు ఆకర్షింపబడడానికి సాయిపథాన నడవడానికి దోహదపడ్డాయి.

తాము చేసే ఈ సత్సంగాలు కేవలం బాబా గురుదేవుల కృపావిశేషమేనని, ఇందులో తన గొప్పదనం ఏమాత్రం లేదనే ఎరుకలో ఆయన ఎప్పుడూ ఉండేవారు. ఈ సత్సంగాలు మిషలుగా బాబా, గురుదేవుల సన్నిధిని చేరి ఉద్ధరింపబడిన జీవితాలు ఎన్నెన్నో...

మా ఇద్దరి పట్ల నాన్నగారికి విపరీతమైన మమకారం. మమ్మల్నిద్దరినీ ఎంతో గారాబంగా, అడిగినది లేదనకుండా పెంచారు. మా పట్ల ఆయనకున్న మమకారం వల్ల అప్పుడప్పుడు మాతో ఆయన సరిగా సమయం గడపలేకపోతున్నానని గురువుగారి వద్ద బాధను వ్యక్తం చేసేవారు. అప్పుడు గురువుగారు మా నాన్నగారికి చెప్పిన మాటలు మా జీవితాలని మార్చేశాయి. గురువుగారు మా నాన్నగారితో "నువ్వు సత్సంగాల మీద, బాబా మీద మాత్రమే దృష్టి పెట్టు, వాళ్ళిద్దరి గురించి నేను చూసుకుంటాను, వాళ్ళ బాధ్యత నాది. నువ్వు సత్సంగాలు చూసుకోకపోతే నేను వాళ్ళను చూసుకోను" అని గురువుగారు మా నాన్నగారితో చెప్పారు. ఆ క్షణం నుండి మా గురించిన ఏ విషయాన్నైనా మా నాన్నగారు పట్టించుకోవడం మానేశారు. మమ్మల్ని పూర్తిగా గురువుగారికి వదిలి పెట్టేశారు. అది మొదలు మా ఇద్దరి బాధ్యత పూర్తిగా గురువుగారే తీసుకున్నారు. ఈనాటికీ అనుక్షణం గురువుగారి రక్షణ మాకు అనుభవైకవేద్యం. ఈరోజు మేము ఇలా ఉన్నామంటే కారణం అందుకు కేవలం గురువుగారికి మా నాన్నగారి పట్ల ఉన్న అపారప్రేమేనని మనస్ఫూర్తిగా నేను నమ్ముతున్నాను.

ఈ విధంగా మా నాన్నగారి ద్వారా గురువుపై ఎలా ఆధారపడాలో నేను నేర్చుకున్నాను. గురువుగారికి మా నాన్నగారంటే ఎంత ప్రేమో ఆయన మా మీద చూపించిన ప్రేమ ద్వారా నాకు అర్థమైంది. ఆయన మమ్మల్ని ఎంతగా ప్రేమించేవారంటే మా నాన్నగారిని కూడా



## శ్రీబాబూజీ అపరిగ్రహ నియమం గురించి వారి మాటల్లోనే...



**గురువుగారు :** నిజమైన ఎమోషన్‌కి, ప్రిన్సిపుల్‌కి రెండింటికీ తేడా ఉండకూడదు. ఆ ప్రిన్సిపులే మన ఎమోషన్ కావాలి. నేననేటువంటిది మీ అందరి దృష్టిలో ఒక ప్రిన్సిపుల్ కావాలి. ఆ ప్రిన్సిపుల్ పట్ల మీకు ఎమోషన్ ఉండాలి. అది ఉన్నప్పుడు, నా ప్రిన్సిపుల్స్ మీ ప్రిన్సిపుల్స్ అవుతాయి. ఆ ప్రిన్సిపుల్స్ పట్ల మీకు ఎమోషన్ ఉంటుంది. కాబట్టి ప్రిన్సిపుల్సా? ఎమోషనా? అని కాదు అక్కడ ప్రశ్న. ప్రిన్సిపుల్స్ పట్ల ఎమోషన్ ఉండటమే. ఎమోషన్, ప్రిన్సిపుల్: ఏది ప్రిన్సిపుల్, ఏది ఎమోషన్ అనే దానికి తేడా తెలియకుండా పోవడం. ఇప్పుడు మీరు అంటారు, గురువుగారు అపరిగ్రహం నియమం పెట్టుకున్నారు, అది ఆయన ప్రిన్సిపుల్ అని. దానిని ప్రిన్సిపుల్‌గా నేనేమీ అనుకోవడం లేదు. నాకెవ్వరూ ఆ నియమం పెట్టలేదు. నా ఎమోషన్ అది. నాకు నచ్చిందది. నాకది సంతోషాన్నిస్తోంది. చెయ్యి అంటూ చాచితే బాబా ముందు చాచాలి, ఇంకెవ్వరి ముందూ చాచకూడదు. మన కష్టార్జితంతోనే తినాలి. ఎవ్వరి దగ్గరా అయాచితంగా ఒక్క మెతుకు కూడా భోంచెయ్యకూడదు. అది తీసుకోవడం తప్పా? దక్షిణలు తీసుకోవడం తప్పా? డోనేషన్‌లు తీసుకోవడం తప్పా? తప్పొప్పుల గురించి నిర్ణయం చేసేదానికి నేను లేను. అది రైట్ కావచ్చు గాక! ఇదే తప్పు అయివుండవచ్చు కూడా, నేనేమీ కాదనడం లేదు. కానీ ఇది నాకు నచ్చింది. తప్పయినా నాకు అదే నచ్చింది. నేనందుకనే వీళ్ళకంతా చెప్తుంటాను. బైబిల్‌లో భగవంతుడు ఇచ్చినటువంటి curse క్రింద చెబుతారు, You eat the bread by the sweat of thy brow అని. "నీ చెమటోడ్చి, ఆ చెమట యొక్క కష్టంతో నువ్వు బ్రతకాల్సి వస్తుంది" అని దేవుడు శాపం పెట్టాడని బైబిల్‌లో ఉంది. దానిని నేను శాపం అనుకోవడం లేదు. అది భగవంతుడు మనకిచ్చిన వరం అనుకుంటున్నాను. ఎందుకంటే అది నాకు సంతోషాన్నిస్తోంది. నా కష్టార్జితంతో నేను తినగలిగితే నాకు వచ్చిన ఆనందం, అయాచితంగా వచ్చిన దానితో తినడంలో నాకు కలగడంలేదు. నాకు ఇష్టమైనది చేస్తున్నాను. ఏదో శాస్త్రాలలో నియమం అని, అపరిగ్రహం అనీ... మళ్ళీ పేరు ఒకటి దానికి సంస్కృతంలో... వాళ్ళెవరో నియమం పెట్టారు కనుక, లేకపోతే ఫలానా వాళ్ళు చెప్పారు కనుక నేనేమీ చెయ్యడం లేదు. నాకు ఇష్టం కనుక చేస్తున్నాను. అది తప్పయినా చేస్తాను, రైట్ అయినా చేస్తాను. అది నా ఎమోషన్. ఇది నా ప్రిన్సిపుల్. ఇవి రెండూ విడివిడిగా లేవు నాకు. అది ఒక నియమంగా పెట్టుకొని, ఎట్లాగైనా సరే, బలవంతంగా లోపల మనస్సు అటు పోతున్నా , ఇటుపోతున్నా, నిగ్రహించుకొని, ఆ నియమాన్ని



పాటించాలనేటువంటి తాపత్రయమేమీ లేదు. ఏ నియమమైనా అట్లాగే రావాలి. ఏ ప్రిన్సిపుల్ అయినా అట్లాగే ఉండాలి. అప్పుడు ప్రిన్సిపుల్‌కి, ఎమోషన్‌కీ తేడా లేకుండా పోతుంది.

**భక్తుడు :** ఇప్పుడు ఒక సిచ్యుయేషన్ ఉంది. సాయిపథం ప్రిన్సిపుల్‌తో ఒక మందిరం కట్టాలి. బాబా దగ్గరకు ఎక్కువ మంది రావాలి. సాయిపథంలో వాళ్ళు ప్రయాణించి హ్యాపీగా ఉండాలనే intentionతో ఒక మందిరం కట్టాలని నేను ప్రయత్నించాను. ఆ మందిరం కట్టే ప్రయత్నంలో, నేను కొంత... అంటే ప్రక్కనవాళ్ళ సాయం తీసుకోవడం, ఇట్లాంటివి జరుగుతున్నాయి. అటువంటప్పుడు... అంటే అది నా వల్ల కాదు. నేను ఒక్కడినే కట్టలేను కాబట్టి, పదిమంది దగ్గర తీసుకొని చేశాను. Intention కరెక్ట్ అయినా సరే, అది తప్పే అంటారా?

**గురువుగారు :** Intention కరెక్ట్ అయినా, తప్పది.

**భక్తుడు :** తప్పా!

**గురువుగారు :** ప్రక్కన వాళ్ళ దగ్గర దానాలు తీసుకొని, దక్షిణలు తీసుకొని మనం దానం చేయడమేమిటి మంచి పని చేయడానికి? నీకు చేతనైంది నువ్వు చెయ్యి. వాళ్ళందరి దగ్గరా తీసుకొని మంచి పనులు ఆ రకంగా చేయించాల్సిన అవసరమేముంది? నిజమైన మంచి పని 'సత్సంగం'తో చెయ్యి, నీలాగే వాళ్ళూ తయారవుతారు, అందరూ కలసి చేసుకొనే యాక్టివిటీ క్రింద చెయ్యండి. ఇక్కడ ఇలాగే జరుగుతూ ఉంది. కానీ అది చాలా జాగ్రత్తగా... కత్తి మీద సాములాంటిది అది. ఎక్కడిదాకా అందరి cooperation తీసుకొని చెయ్యాలి, ఎక్కడిదాకా డొనేషన్ అనే దానికి పోతుందనేది ఎవరికి వాళ్ళు తరచి చూసుకోవాల్సిందే. అందుకనే నియమంగా... అటువంటి పొరపాట్లు పడతారు కనుక, నేనందరికీ ఏం చెప్పానంటే, ఎక్కడా ఎవరి దగ్గరా డబ్బు అడగకండి, విరాళంగా అడగకండి, డబ్బులుగా తీసుకోకండి. ఒకవేళ మందిరంలో ఎక్కడైనా సరే, హుండీలో ఏదైనా డబ్బులుగానీ వస్తే, ఏ రోజుది ఆ రోజు ఖర్చు పెట్టేయండి, రేపటికంటూ నిల్వ చేసుకోకండి. బ్యాంక్ బ్యాలెన్స్ పెరిగిందంటే మాత్రం సమస్యలు తప్పవు. అక్కడ బాబా ఉండకుండా పోయి మనకుండేటువంటిది ఇదే మిగులుతుంది. ఎంతైనా రానీ... వాళ్ళకై వాళ్ళు, నువ్వు హుండీ అక్కడ పెట్టకపోతే డబ్బులు విసిరి కొట్టేసి పోతారు. దానివల్ల మళ్ళీ ఇంకో సమస్య. ఉంటే పెట్టు, దాన్ని పదిమందికి... వాళ్ళ తృప్తికై వాళ్ళు ఇచ్చారు దాన్ని. ఏదో పేదవాళ్ళకు మెడిసిన్స్ ఇవ్వడానికోసం ఖర్చుపెట్టు, ఒక





బాబా గురించి,ఆధ్యాత్మికత గురించి నాన్నగారికి ఉన్న ఎన్నో సందేహాలు తీర్చుకోవడం మొదలెట్టారు. ఆ తృష్ణ, ఆ ప్రయాణం మరింత ముందుకు సాగి శ్రీబాబూజీనే తమ సద్గురువు అనే అవగాహన కలిగి తమ జీవితాన్ని వారికే అంకితం చేశారు. గురువుగారు వెంకటగిరిలో ఉన్నన్ని రోజులు నాన్నగారు పగలంతా ఉద్యోగం, సాయంత్రాలు, రాత్రుళ్ళు మిగిలిన సమయమంతా వారితోనే గడిపేవారు. ఎన్నో రాత్రులు ఇంటికి కూడా వచ్చేవారు కాదు.

ఇంకొంతమంది గురుబంధువులతో కలిసి గురువుగారితో సత్సంగాలు చేసుకుంటూ వారందరూ ప్రపంచాన్ని మర్చిపోయేవారు. గురువుగారు తరచుగా మా ఇంటికి రావడం... నన్ను, వినయ్‌ని ప్రేమగా పలకరించడం నాకు ఇప్పటికీ బాగా గుర్తు. గురువుగారు పరిచయమయ్యాక మా నాన్నగారు ఇంట్లో అప్పటివరకు ఉన్న వివిధ దేవతామూర్తుల ఫోటోలన్నీ తీసివేశారు.

నాకు ఊహ తెలిసినప్పటి నుండి మా ఇంట్లో బాబా ఫోటో తప్ప వేరే ఏ దేవుడి ఫోటో లేదు. అలా చిన్నతనం నుండే ఏం కావాలన్నా బాబా ఫోటో ముందు ప్రార్థించడం, అవి పొందడం జరిగేది. తద్వారా బాబా మీద అపారమైన ప్రేమ విశ్వాసాలు నాలో, మా తమ్ముడిలో అప్పుడే పురుడు పోసుకున్నాయి. ఆ తర్వాత కొన్నాళ్లకు గురువుగారు కుటుంబంతో సహా శిరిడీకి తమ నివాసాన్ని మార్చాక నాన్నగారు కొన్ని నెలల పాటు ఉద్యోగానికి సెలవు పెట్టి శిరిడీలోనే ఉండి పోయేవారు.

ఒకసారి శిరిడీ నుంచి వచ్చాక మా నాన్నగారు గురువుగారి గురించి చెబుతూ శరత్‌బాబుగారు ఇప్పుడు ఆధ్యాత్మికంగా ఎంతో ఉన్నత స్థానంలో ఉన్నారని, సాయిబాబా అంతటి స్థాయికి ఎదిగారని చెప్పిన మాట నా చెవిలో ఇప్పటికీ వినిపిస్తూనే ఉంది. 1992లో నా పదవ తరగతి పరీక్ష ఫలితాలు వచ్చిన తర్వాత మొదటిసారిగా నేను, వినయ్ గురువుగారిని శిరిడీలో దర్శించాము.

శరత్‌బాబుగారుగా అంతకుముందు ఆయన మాకు ముందే తెలిసినప్పటికీ, గురువుగారిగా ఆయనను దర్శించడం అదే మొదటిసారి. గురువుగారు బాబా అంతటి స్థాయికి చేరుకున్నారని మా నాన్నగారు చెప్పిన మాటలు బుర్రకెక్కక అయోమయ స్థితిలో ఉన్న నాకు, బాబాకు ఆయనకు భేదం లేదని అనుభవాన్నిచ్చి ఎంతో ప్రేమగా గురువుగారు నన్ను అక్కున చేర్చుకున్నారు.

ఉద్యోగరీత్యా నాన్నగారు గణిత ఉపన్యాసకులుగా, వెంకటగిరిలోను, కందుకూరులోనూ పనిచేశారు.



అని పేరు పెట్టడం జరిగింది. అలా బాబాతో నాన్నగారి అనుబంధం ఆయన పుట్టకముందే ఏర్పడింది.

చిన్నతనం నుండే అన్ని విషయాలలోనూ చురుకుగా ఉన్న నాన్నగారి పట్ల తాతగారికి ప్రత్యేక శ్రద్ధ ఉండేది. ఆయనను ఎంతో క్రమశిక్షణతో ఉన్నత విద్యావంతులుగా, బాధ్యతాయుతమైన వ్యక్తిగా తాతగారు తీర్చిదిద్దారు. 21 సంవత్సరాల వయసులోనే గణిత ఉపన్యాసకునిగా వెంకటగిరిలో ఆయనకు ఉద్యోగం లభించడమే అందుకు తార్కాణం. చిన్నతనం నుండే ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశీలించి, పరిశోధించి నేర్చుకోవడం నాన్నగారి స్వభావం. అవగాహన కలిగిన ఏ విషయాన్నైనా ఎంతో ఆసక్తికరంగా ఎదుటి వారికి అర్థమయ్యేలా వివరించడం సాయిప్రసాద్ గారికి వెన్నతో పెట్టిన విద్య. గంభీరమైన వారి స్వరం అందుకు ఎంతో దోహద పడింది. గణిత ఉపన్యాసకునిగా వెంకటగిరిలో జీవితాన్ని ప్రారంభించిన సాయిప్రసాద్ గారికి చిన్నతనం నుండి ఆధ్యాత్మికంగా వెంటాడిన ఎన్నో సందేహాలు ఉద్యోగంలో చేరాక మరింతగా ఎక్కువయ్యాయి. ఆ సమయంలోనే గురువుగారు వెంకటగిరిలో సాయిబాబా సెంట్రల్ స్కూల్‌ని స్థాపించడం జరిగింది.

నాన్నగారికి బాబా గురించి కూడా ఎన్నో సందేహాలు ఉండేవి. బాబా గురించిన తమ సందేహాలను వెంకటగిరిలోని కొంతమంది సాయిభక్తులతో మాట్లాడుతూ అవగాహన పెంచుకునే ప్రయత్నం చేస్తూ ఉండేవారు. ఆ ప్రయత్నంలో భాగంగా సాయిచరిత్ర పారాయణ చేయడం మొదలుపెట్టారు. నాన్నగారు బాబా గురించి తెలుసుకోవాలని చేస్తున్న ప్రయత్నం గురువుగారి చెవిన పడింది. అలా ఒక రోజు స్వయంగా గురువుగారే నాన్నగారిని కలవడానికి డాక్టర్ శ్రీనివాసులురెడ్డిగారితో కలిసి మా ఇంటికి రావడం జరిగింది.

అప్పుడు నా వయస్సు సుమారు ఒకటిన్నర సంవత్సరాలు, మా తమ్ముడు వినయ్ నెలల బిడ్డ. నా దృష్టిలో మా నాన్నగారి జీవితంలో ఆరోజు సువర్ణాక్షరాలతో లిఖించదగ్గరోజు. తన పిచ్చుక కోసం స్వయంగా బాబానే గురువుగారి రూపంలో ఆరోజు మా ఇంటికి విచ్చేశారని నా ప్రగాఢ విశ్వాసం. గురువుగారు అప్పటికే ఆధ్యాత్మికంగా ఎంతో ఉన్నత స్థానంలో ఉన్నారు. ఇవన్నీ తెలియక పోయినా మా నాన్నగారు గురువుగారితో మాట్లాడిన ఆ తొలిక్షణాల నుండి వారికి విపరీతంగా ఆకర్షితులయ్యారు.





మెడికల్ యాక్టివిటీ క్రింద. ఇంకొకదానికి ఖర్చుపెట్టు. దానికి కూడా వీలుపడలేదు. అందరినీ కూర్చోబెట్టి, అన్నం పెట్టి ఖర్చు పెట్టెయ్యి, అంతే. మిగులు మాత్రం పెట్టుకోవద్దు. రేపటికి ఎట్లా? బాబాకు దీపారాధన ఎట్లా చేయాలి? అగరొత్తులు ఎట్లా? నీకు సమస్యే లేదు. ఇక్కడివరకూ తీసుకొచ్చిన బాబా అక్కడికి తీసుకుపోరా? తీసుకుపోలేదూ, లేదని గమ్మున ఉండు. అగరువత్తి పెట్టకు, ఏమైందట? మన సెక్యూరిటీలతోనే మనం ఏడుస్తున్నాం. మన ఫిక్స్‌డ్ డిపాజిట్లు, మన ఇన్సూరెన్సులు, మన మెడికల్ ఇన్సూరెన్సులు... ఇవన్నీ పెట్టుకొని బాబాకు కూడా ఇన్సూరెన్సు చేయించాలా మళ్ళీ మనం? బాబాకు పూజ సక్రమంగా, నైవేద్యం సరిగ్గా జరగడానికోసం ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో డబ్బులు వెయ్యాలి మనం. అంతకంటే అజ్ఞానం ఇంకొకటి ఉందా అసలు? ఆయన సెక్యూరిటీ ఆయన చూసుకోలేరా? ఆయన ఇన్సూరెన్సు ఆయన చూసుకోలేరా? ఇంక మన ఇన్సూరెన్స్ ఏం చూస్తారని? కాబట్టి ఇదీ నేను చెప్పేది. జాగ్రత్తగా... డబ్బులు ఎవరి దగ్గరా తీసుకోవద్దు. ఒకవేళ అక్కడ అయాచితంగా, నువ్వు లేనప్పుడు... అక్కడ పడేస్తే ఖర్చు పెట్టేసేయండి. బాబాకు సంబంధించినదంతా పదిమందితో పంచేసుకోండి, అంతవరకే. నిల్వ ఉంచవద్దు. కోటిరూపాయలు వచ్చినా ఖర్చు పెట్టేయండి. ఒక్క రూపాయి వచ్చినా ఖర్చు పెట్టేయండి. మనకింక ఏమీ ప్రాబ్లెమ్ లేదు. మనం ఇక దేంట్లో ఇరుక్కోము. మన దృష్టి బాబావైపు నుంచి ఇంకోవైపుకి పోయే అవకాశమే లేదు. ఈ ఆర్గనైజేషన్లు, ఈ మందిరాలు పెద్దవి వస్తాయా, రావా? ఇవి వస్తే ఎంత, రాకపోతే ఎంత మనకు? ఏం రాకపోతే? బాబా, మందిరాలు కట్టించమని ఏమైనా గోలపెట్టారా? సత్సంగ కేంద్రాలు పెట్టమన్నారా? ఏమీ అవసరం లేదు. ఇవి సహజంగా జరుగుతాయి. ఎట్లా? మనం పదిమందితో, మన స్మరణలో భాగంగా మనం చేసే యాక్టివిటీలో అవి అలా సహజంగా జరిగితే జరగనివ్వండి, దాని గురించి... నేను దానిని వద్దని కూడా అనడం లేదు. అంతమాత్రం చేత విరాళాలు తీసుకొని మందిరాలు కట్టేటువంటి వాళ్ళని నేను విమర్శించడం లేదు. వాళ్ళు చేసేది తప్పని నేను అనడం లేదు. అదివాళ్ళ పద్ధతి, మంచిదే. ఇది నా పద్ధతి, మీకు ఇష్టమైతే చెయ్యండి. ఏది రైట్? ఏది తప్పు? నాది తప్పయినా ఇది నా పద్ధతి. వాళ్ళదే రైట్ కావచ్చు కూడా, నేను కాదనడంలేదు. దీంట్లో రైట్, తప్పు అని ప్రశ్న కాదు. నా పద్ధతి ప్రకారంగా చెయ్యదలచుకుంటే, ఇదీ నా పద్ధతి. నాకు నచ్చిన పద్ధతి ఇది.

**భక్తుడు :** సార్, గురుబంధువులు ఎవ్వరైనా పెడితే తినవచ్చంటారా?



**గురువుగారు :** తినవచ్చు, తప్పేమీ లేదు. ఎవరో వచ్చారు, వచ్చి భోంచేస్తున్నారు. తినండి, తప్పేమీ లేదు. ఇట్లాంటివి... మనకు వచ్చిన ప్రాబ్లం ఏమిటనంటే, చిన్నచిన్న విషయాల గురించి...నియమం అయినప్పుడు వచ్చే ప్రాబ్లం అది మనకు. నియమం అయినప్పుడు, వాడు భోజనం ఇచ్చాడు, వాడు కాఫీ ఇచ్చాడు, ఈ కాఫీ మరలా మనం ఎట్లా తిరిగి ఇవ్వాలి? అనే వీటి మీద దృష్టి ఉంటుందిగాని, పెద్దదాని మీద మాత్రం ఉండదు. రేపు లక్ష రూపాయలు ఎవడైనాగానీ డొనేషన్ ఇస్తానంటే మాత్రం, అక్కడ అపరిగ్రహం మర్చిపోతాం. కాఫీలు జ్ఞాపకం ఉంటాయి గాని, అవి జ్ఞాపకం ఉండవు. దృష్టి దాని మీద ఉంచండి. మనకొచ్చేటువంటి... మనం తినే తిండి మనం దేనిమీద ఆధారపడి ఉన్నాము? ఇటువంటివి చిన్నచిన్నవి తప్పవు, అవి ఎవరికైనా తప్పవు. అవి మీకూ తప్పవు. నాకూ తప్పవు. ఎవ్వరికైనా తప్పవు. నాకు తెలిసినంతలో నేను ఒక్కదానికి, అపరిగ్రహ నియమాన్ని ఎప్పుడైనా ఉల్లంఘించేటువంటి సందర్భం, ఒక్కటే ఒక్కటి ఉంది. అది నాకు తప్పడం లేదు. నేను ఎప్పుడైనా పూనాకిగాని, ఎక్కడికైనా వెళ్ళినపుడు మన వాళ్ళు ఎవరో కారు తెచ్చి పెట్టి, మీరు పూనా వరకూ మా కారులో రావాలి అని అడుగుతారు. ఆ కారులో మాత్రం వెళ్తాను నేను. నేను టాక్సీనే ఏర్పాటు చెయ్యమని చెప్తాను, కానీ వాళ్ళు కారు తెచ్చి అక్కడ పెడతారు. కారు దిగీ దిగగానే డబ్బులిస్తే ఎలా ఉంటుందో ఆలోచించండి మీరు, అపరిగ్రహ నియమం పేరుతో. తను నాపట్ల ప్రేమతో తీసుకొచ్చాడు. అది ఒక్కటి మాత్రం నేను ఆపలేకపోతున్నాను. దానికి ఏదైనా ఆలోచించుకోవాలి. అది ఒక్కటి మాత్రం జరిగేది. **దానికి నా పద్ధతిలో నేను చేసే దాంట్లో నా ఋణం నేను తీర్చుకుంటున్నాను, అది వేరే విషయం.** ఎందుకంటే అక్కడ ఉండేటువంటిది, element of love and affection. ఏం హనుమంతరావ్? అప్పుడు ఎలా ఉంటుంది? కారు దిగి, పూనా నుండి శిరిడీకి 1500 కదా, 1500 తీసుకో అని మీకు ఇచ్చాననుకోండి... అది ఒక్కటి మాత్రం నేను చెయ్యలేకపోతున్నాను. నేను avoid చెయ్యలేకపోతున్నాను.

**భక్తుడు :** మీ ఋణాన్ని మేము ఎట్లా తీర్చుకోవాలి సార్?

**గురువుగారు :** బాబాను గురించి నిరంతర స్మరణలో ఉంటూ, బాబాను ఇంకా ఇంకా ఎక్కువ ప్రేమించడం ద్వారా తీర్చుకోవాలి. ఇంకా బాబాకు దగ్గరకండి. మీకు బాబా పట్ల ఉండేటువంటి ప్రేమను, భక్తిని మీ సాటివారితో పంచుకోండి. అట్లా ఆ ఋణం తీరుతుంది.

**– శ్రీబాబూజీ అనుగ్రహభాషణాల నుండి**





వ్యభిచార నేరాలకీ, భయంకరమైన తదితర పాపాలకి పరిష్కార మార్గం వాటిలో ఎక్కడన్నా నీకు గోచరించిందా?"

భారతీయ సమాజ దీనావస్థను గిరీష్ అభివర్ణిస్తూ వుంటే స్వామీజీ మౌనం వహించారు. ఆయన కళ్లవెంట నీరు ధారలు కట్టింది. ఆయన గదిలో నుండి వెళ్లిపోయారు. పిదప గిరీష్, శిష్యులతో ఇలా చెప్పాడు "నువ్వు గమనించావా? ఎంత ప్రేమాస్పద హృదయమో! నేను మీ స్వామీజీని ఆయన పాండిత్యం గూర్చి గౌరవించడం లేదు. మానవాళి అనుభవిస్తున్న దుఃఖాలను గురించి వినీవినగానే తానూ విలపిస్తూ గదిలో నుండి వెళ్లిపోయారే, ఆ ఆర్ద్రహృదయాన్ని చూసే గౌరవిస్తున్నాను".

**– 'దైవంతో సహజీవనం' నుండి**

## సాయి "ప్రసాదమే" ఆయన జీవితమంతా

బాబా చుట్టూ, గురుదేవుల ఆధారంగా అల్లుకున్న జీవితాలు మనందరివీను. ఏ గురుబంధువు హృదయాన్ని స్పృశించినా, ఏ గురుబంధువు జీవితాన్ని తరచి చూసినా సాయిలీలా విలాసపు మాధుర్యాలే.. సాయి ప్రేమే గమ్యంగా, సాయి ప్రేమే గమనంగా పూజ్య గురుదేవులు శ్రీసాయినాథుని శరత్‌బాబూజీ విరచించిన కమనీయ కవనాలే...

అటువంటి ఎన్నో కవనాల్లో ఒక సాయిప్రేమామృత కవనం మా నాన్నగారు శ్రీసాయి ప్రసాద్‌రావుగారి జీవితం. మా నాన్నగారి జీవితాన్ని సాలోచనగా పరికిస్తే ఆయన పుట్టకముందు నుండే బాబా ఆయనను తమతో ముడి వేసుకున్న తీరు... ఆయనను తమ ఒడిలోకి తీసుకొని, పొత్తిళ్లలో పొదివి పట్టుకుని, వేలుపట్టి నడిపించిన తీరు... ఎంతో మందిని తమ చెంతకు చేర్చుకోవడానికి ఒక దారంలా ఆయన జీవితం యావత్తూ ఉపయోగపడే భాగ్యాన్ని కల్పించి ఉద్ధరించిన తీరు... ఎంతో ఆనందాశ్చర్యాతిరేకాలను కలిగిస్తుంది... సాయి 'ప్రసాదమే' ఆయన జీవితమంతా అన్న విషయం బోధపడేలా చేస్తుంది.

మా తాతగారు శ్రీకేశవరావుగారు ఉద్యోగం లేక తిరుగుతూ ఉన్న సమయంలో కర్నూలు లోని బాబా మందిరంలో తనకు ఉద్యోగం వచ్చేలా ఆశీర్వదించమని బాబాను ప్రార్థించగా వెంటనే ఆయనకి శ్రీశైలం దగ్గర్లోని దోర్నాలలో టీచర్ ఉద్యోగం లభించింది. ఉద్యోగం వచ్చిన కొద్ది రోజులకే మా నాన్నగారు జన్మించగా బాబాపట్ల కృతజ్ఞతాభావంతో ఆయన మా నాన్నగారికి 'సాయిప్రసాద్'



వంగ నాటక రంగానికి ఒక రకంగా పోషక సాధువు అయ్యారనవచ్చు. కలకత్తాలోని ప్రతి థియేటర్ రంగస్థలంలోను శ్రీరామకృష్ణుల చిత్తరువు చోటుచేసుకోవడం ఒక ఆనవాయితీగా మారిపోయింది.

గిరీష్ ఆత్మార్పణ నిజానికి అద్వితీయం. స్వామి వివేకానంద ఒకసారి ఇలా వ్యాఖ్యానించారు "జి.సి. (గిరీష్)లోనే నేను నిజమైన భగవత్ సేవాతత్పరతను చూశాను.... అతడికి సమానుణ్ణి నేనింతదాకా చూడలేదు. అతడి నుండే ఆత్మార్పణ అలవరచుకొన్నాను."

గిరీష్ జీవిత చరమ దశలో శ్రీరామకృష్ణులను గూర్చి తెలుసుకోవడానికి అనేకమంది సన్యాసులూ, భక్తులూ అతడి వద్దకు వెళ్లేవారు. గురుదేవులను గూర్చి మాట్లాడేటప్పుడు అతడి ముఖం భావోద్వేగాలతో ఎర్రబారేది. వివేకానందస్వామి కలకత్తాలో ఉన్నప్పుడు భక్తులతో, "గిరీష్ వద్దకు వెళ్లి కాస్త "విరుద్ధంగా" మాట్లాడి వద్దాం" అనడం కద్దు. ఉద్దేశపూర్వకంగా శ్రీరామకృష్ణులను తాను విమర్శిస్తే అందుకు గిరీష్ గురుదేవులను విశ్వాసంతో, నిజాయతీతో సమర్థించడం వారు వినవచ్చునని స్వామీజీ ఉద్దేశం. అది అద్భుతమైన ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పిస్తుంది. భక్తులు కూడా గిరీష్ పట్ల ఎంతో గౌరవంగా వ్యవహరించేవారు. దుర్గాచరణ్ నాగ్ ఇలా వ్యాఖ్యానించారు: "గిరీష్ సమక్షంలో ఐదు నిమిషాలు కూర్చున్న వ్యక్తి తాను సాంసారిక యాతనలకు అతీతంగా ఉన్నట్లు భావిస్తాడు."

**ఒక సందర్భంలో వివేకానందస్వామి ఋగ్వేదం గూర్చి పాఠం చెబుతూ, శబ్దం నుండి సృష్టి ఎలా పరిణమించిందో విశదీకరిస్తున్న సమయంలో గిరీష్ అక్కడకు వచ్చాడు. ఆతడి వైపు తిరిగి స్వామీజీ ఇలా అన్నారు "మంచిది జి.సి. వీటిని అధ్యయనం చేయడం పట్ల నీకు ఆసక్తి లేదు. ఈ దేవుణ్ణి, ఆ దేవుణ్ణి ఆరాధించడంలోనే నువ్వు రోజులు వెళ్లదీస్తున్నావు." అందుకు గిరీష్ ఇలా జవాబిచ్చాడు "సోదరా, నేనేం అధ్యయనం చేయగలను? నాకు తీరికా లేదు, అవగాహనా సమర్థతా లేదు. కాని ఈసారి శ్రీరామకృష్ణుల అనుగ్రహం వలన మీ వేదాలకూ, వేదాంతానికీ స్వస్తి చెప్పి నేను మాయాసాగరాన్ని దాటగలను. మీ మూలంగా అనేక విషయాలు బోధించాలనుకొన్నారు కాబట్టే ఆయన మీచే వీటినన్నింటిని అధ్యయనం చేయిస్తున్నారు. నాకు వాటి అవసరం లేదు."** ఇలా అంటూ గిరీష్, ఋగ్వేద గ్రంథాన్ని తన తలతో స్పృశించి, "వేదరూపులైన శ్రీరామకృష్ణులకు జై!" అన్నాడు బిగ్గరగా. ఆ తరువాత స్వామీజీతో అతడు ఇలా చెప్పాడు "సోదరా! నువ్వు వేదాలూ, వేదాంతమూ ఎంతో అధ్యయనం చేశావు. ఈ దేశంలో తాండవిస్తున్న శోకానికీ, పస్తులకీ,



# శుభ్రమైన ఓ రౌడీకథ



**భక్తుడు :** సార్, ఒక పని మీద శ్రద్ధ అనేది కలగాలంటే ఏం చేయాలి?

**గురువుగారు :** ఆ పనివల్ల మనకొచ్చేటటువంటి... అసలు ఆ పని ఎందుకు చేస్తున్నామో దానిపట్ల మనకు ఇష్టం ఉండాలి, కోరికుండాలి. అప్పుడు 'శ్రద్ధ' వస్తుంది. ఇష్టం ఉన్నా ఆ పనిని ఎందుకు చెయ్యలేకపోతున్నాము? దానికంటే ఎక్కువుందా, తక్కువుందా చూసుకోవాలి. ఇప్పుడు కంపెనీ పనులు చేయడం, ఈ రోజు చెయ్యాలి.... ఆ రోజే మంచి సినిమాకు పోవాలి అని ఫ్యామిలీ అన్నారు, నీకు దీనిమీద ఇష్టమా, దానిమీద ఇష్టమా? ఏది ఎక్కువుంటే దాని మీద శ్రద్ధ వస్తుంది. అవేగా అడ్డాలు? పెద్ద అడ్డాలేం లేవు మనకు శ్రద్ధ పోవడానికి! చిన్నచిన్నవే! లేదూ, మనకు ప్రత్యేకంగా ఇష్టం లేకపోయినా, నా మీద ప్రేమ ఉంటే నేను చెప్పాను గనుక అవైనా చేయాలి, అదన్నా ఉండాలి. అది చేయడం లేదనంటే, మీరనుకున్నంత ప్రేమ నా మీద లేదు అని అర్థం. అంతేగా? అది అన్నింటికంటే మంచిది. ఎందుకంటే ఆ పని వల్ల వచ్చేటటువంటి ఫలితం మీద మనకు ఆసక్తిలేదు. నేను చెప్పాను కనుక చేస్తారంతే.

**భక్తుడు :** సార్, నిత్యజీవితంలో మనం... అంటే చాలా మందితో వర్క్ చేస్తూ ఉంటాం. వాళ్ళంటే నాకు పెద్దగా ఏమీ ఉన్నా, లేకపోయినా... వాళ్ళు చేసే చిన్న చిన్న పనుల్ని, ఏంటి వీళ్ళు ఇలా చేస్తున్నారు, అలా చేస్తున్నారు అని, దాన్ని ఎక్కువ చేసి చూసి, ఆ రిలేషన్‌షిప్ పాడు చేసుకోవడానికి ట్రై చేస్తుంటాను. అటువంటి థాట్స్ ఏం లేకుండా ఉండాలంటే ఏం చేయాలి సార్?

**గురువుగారు :** ఎందుకు వస్తున్నాయో ఆలోచించు. నిజంగా వాళ్ళు చేసేటువంటి తప్పువల్ల వస్తోందా? లేకపోతే మనం చేయలేకపోయిన దానికి, లేకపోతే దాన్ని కప్పిపుచ్చుకునేదానికి.... మన అహంకారం చేసేటటువంటిదా అనేది ఆలోచించు. ఎక్కువ ఇవే ఉంటాయి. అప్పుడేం చేస్తామంటే మేం చేస్తామని చెప్తాం. మనం చెయ్యం. మనం ఇంటి ముందు కుప్పేసుకోని కూర్చోనుంటాం అనమాట. చెయ్యండి. చేస్తే మంచిదే. మన దగ్గర ఒక్కటి మాత్రం గుర్తు పెట్టుకోవాలి. మనం 'బాబా'ను ఎంతసేపు స్మరణ చేస్తున్నాము, ధ్యానం చేస్తున్నాము? వీటికంటే ముఖ్యంగా ఎవ్వరిని గురించి కూడానూ చెడుగా మాట్లాడటం అనేటటువంటిది మాత్రం పెట్టుకోకండి, సత్సంగంలో. 'బాబా'కి అన్నింటి కంటే రోతైన విషయం అదే. ఆయన దాన్ని ఏమంటారో, చదివారుగా చరిత్రలో. **'వరాహచర్య'** అన్నారు. వీలైతే అవకాశం ఉంటే ఎదుటివాడిలో ఏదైనా పాజిటివ్‌గా ఒక్క పాయింట్ ఉంటే దాని గురించే మాట్లాడండి,



ఏ పరిస్థితుల్లోనైనా. నిజంగా చెడున్నా సరే, దాని గురించి మాట్లాడకండి. విమర్శ వల్ల ఏమీ కాదు. దాన్ని ఒక నియమం క్రింద పెట్టుకోండి. ఇతరులను గురించి మాట్లాడటం ఒక నిషేధంలాగా. ఒకవేళగానీ అలవాటు మీద ఎవరన్నా గానీ అంటే ప్రక్కన వాళ్ళకి రిమైండ్ చేయండి. గురువుగారు చెప్పారు కదా, ఎట్లాంటి పరిస్థితుల్లోనూ చెడుగా మాట్లాడొద్దు అని. ఎదుటివాడిలో ఉండే చెడు ఎటువంటిది? వాడికీ ఇష్టం ఉండదు. నిజంగా చెడు ఉంటుంది, చెడు అంటే పొరపాటు. వాడిలో కొన్ని దుర్గుణాలు ఉంటాయి. అవి పోగొట్టుకోవడానికి కోసంగా ప్రయత్నం చేస్తుంటాడు. పోగొట్టుకోలేక పోతున్నాడు. మనం పోగొట్టుకోగలుగుతున్నామా? ఈ పోగొట్టుకోలేక పోవడం అనేటువంటిది... ఇప్పుడు మనలో ఉండే... అన్నం తిన్న తరువాత మనకొచ్చే మలబద్ధకంలాంటిది. ఫ్రీగా మోషన్ కావాలని ఉంటుంది. రాదు, ఏం చేస్తాం? ఇది శారీరకంగా ఉండేటువంటి పెంటైనట్లయితే, ఇది మానసికంగా ఉండేటువంటి పెంట. ఇది మనకు మానసికంగా వచ్చేటు వంటి మలబద్ధకంలాంటిది! ఇది మనలో ఉండేటు వంటి మలం, మనసులో ఉండే మలం. ఈ మలాన్ని గురించి మాట్లాడటంతో ఏం చేస్తున్నాం? పందిలాగా ఆ మలాన్ని మనం నాకుతున్నాం. అందుకని బాబా యాప్ట్‌గా ఇచ్చారు, ఆ ఉదాహరణ కూడా. ఆ పంది చేసే పనేరా నువ్వు చేసేది అన్నారు. ఎవరి గురించైనా చెడుగా మాట్లాడితే అది గుర్తుపెట్టుకోండి. నిజంగా ఉంది సార్, వాడిలో దుర్గుణం. మరి నిజమైన పెంటే. తింటామా? నిజం కాబట్టే నాకకూడదు అసలు. ఏది చేసినా, చేయకపోయినా అది మాత్రం దృష్టిలో పెట్టుకోండి. ఎట్లాంటి పరిస్థితుల్లోనూ విమర్శలు వద్దు. నెగటివ్‌గా మాట్లాడటం వద్దు. **అది మన సత్సంగాల్లో నంబర్‌వన్ ప్రిన్సిపుల్ కావాలి. ఎందుకంటే... ఎందుకు చేయాలి? 'బాబా'కు ఇష్టంలేదు కనుక.** ఇంకా దాంట్లో ఉండేటు వంటి ఎన్నో నష్టాలున్నాయి, అవన్నీ మీకు నేను చెప్పను. ఇదొక్కటి చేయండి చాలు. నాకది ఇష్టం. దాంట్లో ఎందుకు చేయాలి, ఎందుకు చేయకూడదు, దీంట్లో ఉండేటువంటి పరిణామాలేమిటి... ఇవన్నీ తెలుసుకొని చేయడం అదంత సరైనది కాదు. సరైనదే, కానీ దానికంటే కూడానూ బాబాకిష్టం లేదు, నేను చేయలేను. గురువుగారు చెప్పారు, నేను చెయ్యను. అంతే, దానికి మించిందిలేదు.

**భక్తుడు :** లోపల వచ్చే ఆలోచనల సంగతి... కనపడతాయి కదా సార్?

**గురువుగారు :** కనపడతాయా?

**భక్తుడు :** లోపం ఏదైనా కనపడితే, లోపల మనకు ఆలోచనలు వస్తాయి. అదట్లా ఇదట్లా అనిపిస్తుంది.





ఏంటనంటే మీకు బ్యాంకులో ఉండే సేవింగ్ కాదు. వీటన్నింటివల్ల వచ్చినటువంటి నిశ్చింత, ఆ సంతోషం – ఇది నిజమైన సేవింగ్. ఈ సేవింగ్‌ని బాబాకు ఉపయోగ పెట్టండి. నెలకు వంద డాలర్లా, వెయ్యి డాలర్లా బాబాకివ్వడం? అది కాదు కావల్సింది బాబాకు. దీనివల్ల వచ్చిన నిజమైనటువంటి net profit ఏంటనంటే, సేవింగ్ ఏంటనంటే మనలో ఉండే నిశ్చింత, ఆనందం, మన టైమ్. అదీ నిజమైన, బాబాకు మనమిచ్చే 'దక్షిణ'. అది మనం ఒక్క పాలు ఇచ్చినా అది పదివేల డాలర్ల ఎత్తు. ఆస్తి అన్నారు, మీరడిగారు, బాబా ఇచ్చారు. బాబా అడిగింది కూడా ఒకటుంది, రెండు పైసల దక్షిణ. అది ఆయనికిచ్చేయండి. అదీ 'నిశ్చింత'.

**– శ్రీబాబూజీ అనుగ్రహభాషణాల నుండి**

## గురు 'బంధుత్వం' – గురుతర 'బాధ్యత'

దివి నుండి భువికి మహాత్ముడు దిగివచ్చేది కరుణానుబంధంతో దైవం తన కప్పగించిన జీవులను గమ్యం చేర్చడానికే. అణువుణువు ప్రేమను నింపుకున్న భక్తుడు తన సద్గురుచంద్రునితో ఉన్న ప్రేమబంధం కారణంగా ఆ మహితాత్ముడు అవనికి వేంచేసే ప్రతీసారి ఏదో ఒక ఉచితోచిత పాత్రతో వారి పాదాలనల్లుకుంటాడు, అలా ఎందరో. అయితే ప్రతీ పాత్ర (గురుబంధువు)కు తనదే అయిన బంధం 'గురువు'తో ఉంటుంది. ఈ అనుగ్రహలీలా వినోదనాటకంలో తనతోటి పాత్రలను (ఇతర గురుబంధువులను) అర్థం చేసుకుంటే జీవితరంగంలో ఈ జన్మ 'నాటకం' రక్తి కడుతుంది, ఎన్నో పిచ్చుకలకు ఈ పాత్రలు దారాలవుతాయి, అవ్వాలి. శాస్త్రీయంగా మానవ జన్యుక్రమం ఏ ఒక్కరిదీ మరొకరితో సారూప్యంగా ఉండదు, సంస్కారాలూ అంతే కదా మరి. మూర్తీభవించిన ప్రేమ అయిన 'గురువు' వల్ల ప్రభవించిన గురు'బంధుత్వం' రాబోయే తరాలను నిర్మించే గురు'తర' బాధ్యత. సాటి గురుబంధువుల ప్రేమను సరిగ్గా అర్థం చేసుకునే వివేకం మనలో పాదుకుంటే మది ప్రేమ'వన'మవుతుంది. మనచుట్టూ సాయి'ప్రేమ' సౌరభం గుబాళిస్తుంది. శ్రీరామకృష్ణుల చరిత్రలో ఇద్దరు అనన్య గురుభక్తుల పరస్పర ప్రేమ ఎలా చరిత్రలో నిలిచిపోయిందో గమనిద్దాం. మన బంధుత్వాల వెనుక బాధ్యతను గుర్తిద్దాం.

**– గురుకృప**

గిరీష్ ప్రవేశపెట్టిన ఒక సంప్రదాయం నేటికీ పాటిస్తున్నారు. రంగస్థలం మీద హాజరు కాకముందు ప్రతి నటుడు, ప్రతి నటీమణి శ్రీరామకృష్ణుల చిత్తరువుకు నమస్కరించాలి. ఆ రీతిలో శ్రీరామకృష్ణులు



అనిపించిందంటే, మంచిదే అది మనకు. నయాగరా ఫాల్ మనకది చెప్పిందంటే అది మనకు గురువవుతుంది. ఏం చేసినా సరే, నామం చేసినా, బాబా దగ్గరకు పోయినా, ఎక్కడికి పోయినా ప్రతి దాంట్లో నుంచి మనం నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది. అన్నీ మనకు బాబాపట్ల మనకుండే లవ్‌కి ఎక్స్ప్రెషన్స్. ఇంతకుమించి ఇక వేరే దాని గురించి ఏమీ ఆలోచించొద్దు.

**భక్తుడు :** గురువుగారూ! మామూలుగా బిజినెస్ చేయడం అనేది, దాని యొక్క ఉపయోగం ఏమిటి?

**గురువుగారు :** బిజినెస్ ఎందుకు చేస్తావు? డబ్బులకోసం చేస్తావు. డబ్బులు ఎందుకు అనంటే చక్కగా ఎంజాయ్ చేసేదానికి, సెక్యూరిటీ కోసం. అంతే!

**భక్తుడు :** అంటే మామూలుగా మాట్లాడుతూ ఉంటే, ఇప్పుడు ఉద్యోగం చేస్తూనే బిజినెస్ చేద్దామంటారు. ఎందుకు అంటే, అది పదిమందికి ఉద్యోగం కూడా కల్పిస్తుంది కదా!

**గురువుగారు :** అది by product. పదిమందికి ఉద్యోగం ఇవ్వడానికి... అది ఆత్మవంచన అవుతుంది. దాని కోసం చెయ్యాల్సిన అవసరమేమీ లేదు. చేసేటువంటి పని దానికి కూడా ఉపయోగపడుతుంది కనుక చేస్తాం. మనం వ్యాపారం చేసేది మాత్రం డబ్బులు సంపాదించడానికే. మనం డబ్బులు సంపాదించుకుంటూ పదిమందికి కూడా ఉపయోగపెట్టే దానికోసం ప్రయత్నం చేస్తాము. అంతే తప్పితే మీరెందుకు వ్యాపారం మొదలుపెట్టారంటే, ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ చేయడానికి అని చెప్పకండి. తప్పది. ఆత్మవంచనది. దీంట్లో తప్పేమీ లేదు. ఉన్న దాంతోనే తృప్తి పడతాం అనే మాటకొచ్చే పనైతే మీరు అమెరికాకు పోవాల్సిన అవసరం లేదు. అక్కడ కూర్చొని ఆ మాట చెప్పకూడదు. వినేదానికి కూడా బాగుండదది. మీరంత దూరం పోయిందే ఎందుకు? ఎక్కువ డబ్బు సంపాదించుకోవడానికి కదా? మరి అయినప్పుడు అక్కడికి పోయిన తర్వాత, ఎక్కువ అనేది ఎంతకి ఎక్కువ? ఇప్పుడు 80 వస్తూ ఉంది. 120 అయితే తక్కువా? ఆఁ, ఎందుకండీ మనకుండే దాంతో తృప్తిపడిపోతే పోతుంది కదా, ఆశకి అంతేమిటి అనంటే... ఇక్కడే ఉండండి, అక్కడికి ఎందుకు పోవడమైతే? కాబట్టి 80కి తెగబడినవాళ్ళకి 120 అయితే ఏం తప్పంట? కాబట్టి అదేమీ తప్పు కాదు. మనసులో ఉండేటువంటి దాన్ని, ఒక టార్గెట్‌ని సాధించాలి మనం, హ్యాపీగా ఉండాలి, నేనుంటే పదిమందికి సహాయం చెయ్యొచ్చు, సెక్యూరిటీ ఉండాలి తప్పేం లేదు. నేను చెప్పేదేమిటంటే, ఆ వచ్చినటువంటి సెక్యూరిటీని... అది సేవింగ్‌లాంటిది. నిజమైన సేవింగ్





మాట్లాడకుండా ఉండటం చేయవచ్చు, నోటితో చేసేది కాబట్టి. కానీ లోపల వచ్చే ఆలోచనలు... అది ఎట్లాగా?

**గురువుగారు :** మాట్లాడకపోతే తగ్గిపోతాయి. వాటికి వ్యక్తీకరణ లేదనుకో తగ్గిపోతాయి. నేనందుకనే చెప్పేది... ప్రేమకైనా, ద్వేషానికైనా వ్యక్తీకరణ ఉంటేనే పెరుగుతుంది. ఈ సత్సంగం, ఇలా కూర్చోవడం, ఇదంతా ఎందుకు? ఈ సత్సంగాలన్నీ, ఇప్పుడు ఇతను చెప్పాడు, అమెరికాలో అన్నదాన కార్యక్రమాలు చేస్తాడని. ఇటువంటి ఫన్నీయాక్ట్స్ ఎందుకు చేయాల్సి వస్తోంది? మనలో ఉండేటువంటి ఇష్టాన్ని, ప్రేమని వ్యక్తీకరించుకునే రూపాలవి. వ్యక్తీకరించే కొద్దీ అవి ఇంకా పెరుగుతాయి. అట్లా కొంతకాలం మాట్లాడకుండా ఉండండి. అసలు ఆలోచనలు రాకుండా పోతాయి. మొదట మొదట వస్తాయి కొంతకాలం. వ్యక్తం చేయాలనే కోరిక కలుగుతుంది. మనం మాట్లాడకపోయినా, ఎదుటివాడు మాట్లాడుతుంటే వినాలని ట్రై చేస్తాము ఫస్టు. అట్లా మాట్లాడేటువంటి వాళ్ళ స్నేహం చెయ్యడానికి ప్రయత్నం చేస్తాము. రకరకాలు ట్రిక్స్ చేస్తుంది మనసు. కొంతకాలం తర్వాత మనలో ఇంట్రెస్ట్ పోతుంది. ఉపయోగం లేకుండా ఎందుకబ్బా రావడం అని గమ్మునుంటాం. తిరువణ్ణామలైలో కూర్చొని ఉన్నాం. నేనిప్పటిదాకా... ఆ మాట ఆయన బయటకు చెప్పకపోయినప్పటి కూడానూ నిజజీవితంలో ఆచరించారు 'రమణమహర్షి'. ఎప్పుడూ, ఎవర్ని గురించీ చెడుగా మాట్లాడేవారు కాదాయన. ఎంత వీలైతే అంత ఒక చిన్న పాజిటివ్ యాస్పెక్ట్ ఉంటే, దాని గురించే మాట్లాడేవారు. ఎంతగా ఉండినదంటే... ఆ రోజుల్లో, ఈ ఊర్లో ఒక చిన్న రౌడీ ఉండేవాడు. వాడు ఇక్కడ దార్లో పోయేటువంటి, గిరిప్రదక్షిణ చేసేటువంటి ఆడవాళ్ళను గలభా చేయడం, కొందరి దగ్గర వాచీలు తీసేసుకోవడం, డబ్బులు తీసేసుకోవడం, వాడు చెయ్యని అక్రమాలు లేవన్నమాట. వాడంటే అందరికీ భయం. ఒకరోజున వాడు చచ్చిపోయాడు. ఆ వార్త ఆశ్రమానికి వచ్చింది. అందరూ కూర్చొనున్నారు ఒక దగ్గర. ఆ వార్త తెలియగానే ఒక్కొక్కళ్ళూ వాళ్ళ ఒళ్ళు మర్చిపోయారు. మర్చిపోయి, వాడు ఇట్లా చేశాడు, మొన్న అట్లా పోయేటప్పుడు వాణ్ణి ఇట్లా చేశాడట, ఇలా పోయేటప్పుడు వీణ్ణి ఇలా చేశాడట అని చెప్పి వాడి లీలలంతా గానం చేయటం మొదలుపెట్టారు... ఒళ్ళు మర్చిపోయి అందరూ మాట్లాడుతూ ఉన్నారు. ఒక గంట, రెండు గంటలసేపు వాడు చేసిన అకృత్యాలన్నీ చెప్పారు అక్కడందరూ. రమణమహర్షి మాత్రం వింటూ గమ్మునున్నారు, ఏం మాట్లాడలేదు. అంతా అయిన తర్వాత ఆయన ఒక్క మాట మాత్రం అన్నారు... "అవన్నీ సరే గానీ,



వాడు చాలా శుభ్రంగా ఉంటాడు ఎప్పుడూ, మంచి గుడ్డలు వేసుకుంటాడు". వాడి దగ్గర ఉండే ఒకే ఒక్క గుణం, సుగుణం అది. ఆయన మాట్లాడిన మాట అదొక్కటే. వాడు ఎప్పుడూ శుభ్రంగా ఉంటాడట. మంచి ఉతికిన గుడ్డలేసుకుంటాడట అని గమ్ము నుండిపోయారు. **అదొక్కటి గుర్తుపెట్టుకుంటే మనకు మహాత్ములు ఆచరించినటువంటి ఆచరణ ఎటువంటిదో అర్థమవుతుంది.** ఎంత చిన్నదైనా సరే, పాజిటివ్‌గా... ఆయన చేసిన కామెంట్ అది.

**– శ్రీబాబూజీ అనుగ్రహభాషణాల నుండి**

## బాబాకు మనమిచ్చే నిజమైన దక్షిణ

**భక్తుడు :** గురువుగారూ, ఏదైనా ఒక పని చేసేటప్పుడు మనం ఫోకస్డ్‌గా ఉండాలంటే, మనసు మొత్తం అదే పని మీద పెట్టాలంటే చాలా సందర్భాల్లో సాధ్యపడటం లేదు. దాన్ని ఎలా చేయగలగాలి, సార్?

**గురువుగారు :** అందుకే ఈ ప్రయత్నాలంతా, ఇవన్నీ చేసుకునేది కూడా అందుకే. మనం డైరెక్ట్‌గా పెట్టలేము కనుక దానికి దోహదం చేసేటువంటి పనుల ద్వారా మనం దాని మీద పెట్టడానికోసం ప్రయత్నం చేస్తున్నాం. పోయేకొద్దీ పోయేకొద్దీ ఫోకస్ పెరుగుతూ పోతుంది. అది ఎట్లా పోతుంది. ఎలా తెస్తారు అనేటువంటిది బాబాకు వదలిపెట్టండి. అప్పటిదాకా మనం చేసుకుంటూ పోవడమే, అంతే!

**భక్తుడు :** ఆలోచనా విధానంలో కూడా కొన్ని అంత క్లీన్‌గా ఉండవు గురువుగారూ, చాలా చండాలంగా ఉంటాయి ఆలోచనలు. అప్పుడు సర్లే బాబా చూసుకుంటారు అనిపిస్తుంది. మళ్ళీ వేరే పని ఏదో ఒకటి స్టార్ట్ చేస్తాము. ఆ చేసేటప్పుడు మళ్ళీ అలాంటి ఆలోచనలు వస్తూ ఉంటాయి. మనం ఎంత మర్చిపోయినా అప్పుడప్పుడు గుర్తొస్తూ ఉంటుందది. దానికి మనం ఏమైనా చేయగలమా?

**గురువుగారు :** దాని గురించి ఎక్కువ ఆలోచించొద్దు. చేసిన తప్పులు గురించి ఆలోచించుకుంటూ ఉండటం కాదు. ఏం చేయాలో దాని గురించి ఆలోచించండి చాలు. తప్పులు, రైట్లూ, మంచిది, వీటి గురించి ఆలోచించకండి. తప్పూ, రైటూ కాదు. మన టార్గెట్‌కి మనం ఎంత దూరంలో పోతున్నాము? మనకు బాబా పట్ల ఉండేటువంటి మన ప్రేమను మనమెట్లా వ్యక్తం చేసుకుంటున్నాము? ఎన్ని రకాలుగా వ్యక్తం చేసుకుంటూ పోతున్నాము? వీటి మీదనే ఫోకస్ చెయ్యండి. ఈ తప్పులూ,





ఒప్పులూ, వీటినెట్లా సరిదిద్దుకోవాలి అని వీటి గురించి ఆలోచనే వద్దు. అది బాబాపథం కాదు. నేను గిల్ట్, తప్పు, నేను పాపిని, నేను పాతకుండను... మనది కాదది. ఆ లెవెల్‌లో అసలు ఆలోచించనేవద్దు. అక్కడ తప్పేంటి, రైటేంటి? మనందరం బాబా పిల్లలం. చేస్తే పిల్లలు కాక ఇంకెవరు చేస్తారు తప్పు? చేస్తాం, ఏమైందట అయితే? అదీ మనకుండాల్సిన యాటిట్యూడ్. అంతే తప్పితే మనకు పర్ఫెక్షన్, ఒక గోల్, ఆ గోల్‌కు 'బాబా'... అబ్బో, అవన్నీ చాలా పెద్ద పెద్ద విషయాలు. మనకొద్దు అవన్నీ. చక్కగా బాబా పిల్లల క్రింద ఆడుతూ, పాడుతూ లైఫ్‌ని హ్యాపీగా, ఆనందంగా ఎంజాయ్ చేయండి. రైటేంటనంటే, ఏమన్నా ఏం చేయాలి? సాధనంటే ఏమిటి, సత్సంగమంటే ఏంటి, ధ్యానమంటే ఏంటి? మనం ఏం చేయాలి? అనంటే... ఒక్కటే, మనకుండేటువంటి, బాబా మీద ఉండేటువంటి ప్రేమను ఏ రకంగా వ్యక్తం చేయగలమో ఆ రకంగా వ్యక్తం చేయండి. మనం చేసే సోకాల్డ్ సాధన ఏంటనంటే, The expression of our love of Baba! ఎక్స్ప్రెస్ చేసేకొద్దీ లవ్ పెరుగుతుంది. లవ్ పెరిగేకొద్దీ ఎక్స్ప్రెషన్ పెరుగుతుంది. ఎంతవరకు పోతుందనంటే ఇక మనమంటూ లేకుండా పోవాలి. అదే లవ్‌లో ఉండేటువంటి ప్రధానమైన లక్ష్యం. లవ్‌లో ఎప్పుడూ తనని తాను మర్చిపోవాలనిపిస్తుంది, merge అయిపోతుంది. దానికి దోహదం చేసే పనులు చేయడం. ఈ లోపల ధర్మాధర్మాలు, గిల్ట్... వీటి గురించేమీ ఆలోచనలే వద్దు. ఏ సాధనలు చెయ్యాలి, ధ్యానం ఎట్లా చెయ్యాలి, కూర్చొని చెయ్యాలా, నిలబడి చెయ్యాలా, జపమాల ఇటు త్రిప్పాలా, అటు త్రిప్పాలా? ఆ జపమాలకి ఎన్ని రకాలవి ఉండాలి? అవేమీ లేదు. బాబా స్మరణ చేసినా, బాబాపట్ల మనకుండేటువంటి ప్రేమను వ్యక్తం చేసేటువంటి రూపం మాత్రమే!

**భక్తుడు :** ఎంజాయ్ చేస్తూ ఉండాలంటే, ఎంజాయ్‌మెంట్ అనగానే ఏ సినిమా చూస్తేనో, లేకపోతే ప్లేసెస్ తిరిగితేనో అనేటువంటి... అంటే అక్కడ ఏ గోల్ లేకుండా.

**గురువుగారు :** వెళ్ళండి, తప్పేంటి? సినిమాకు పోవాలనిపించింది బలంగా మనకు. తప్పేమీ లేదు. వెళ్ళేసి రండి. సినిమా చూడటం పాపమేం కాదు. నయాగరా ఫాల్స్‌కి పోవడం అంతకంటే మహా పాతకమూ కాదు. ఏమైందట పోతే? పొండి. అంత పెద్ద నయాగరా ఫాల్స్ చూస్తుంటే మనకేమనిపించాలనంటే, ఏంట్రా, ఫాల్‌ని చూడటానికా మనం పోయేది? మనం పైకి కదా పోవాలి? ఎక్కడైనా సరే ఇట్లా పైకెళ్ళేటువంటి నీళ్ళు ఉంటే చూస్తే బాగుండునే అనిపించాలి మనకు. పై నుండి నీళ్ళు పడటం ఏముంది పెద్ద విశేషమక్కడ? Fall... We are going to watch it fall! అది